



ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం

- కూటమి మేనిఫెస్టోలో ప్రకటన
- రైల్వే జోన్ పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చూస్తాం
- ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షిస్తాం
- సుజల స్రవంతి పథకానికి నిధులు
- ఉత్తరాంధ్రకు ప్రత్యేకంగా ఎంప్లాయిమెంట్ జోన్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామని తెలుగుదేశం, జనసేన, బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం భూములు కేటాయించకపోవడం వల్ల ఆగిపోయిన రైల్వే జోన్ పనులను ముందుకు తీసుకువెళతామని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. జోన్‌కు తక్షణమే భూములు ఇస్తామని హామీ ఇచ్చారు. 'విశాఖ ఉక్కు...ఆంధ్రుల హక్కు' అంటూ సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు.

ఉత్తరాంధ్రాకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్

రాష్ట్రంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అభివృద్ధిలో బాగా వెనుకబడ్డాయి. ఇక్కడి వారికి పెద్దగా ఉపాధి అవకాశాలు లేవు. ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. తాము అధికారంలోకి వస్తే రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రత్యేకంగా ఎంప్లాయిమెంట్ జోన్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌తో ప్రధాన ప్రాంతాలను అనుసంధానం చేసి పారిశ్రామికాభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తామన్నారు.

జనరంజకం

తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

సంక్షేమానికి పెద్దపీట

- మహిళలు, రైతులు, యువత సహా అన్ని వర్గాలకు వరాలు
- యువతకు 20 లక్షల ఉద్యోగాలు/నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- ప్రతి రైతుకు ఏటా రూ.20,000 సాయం
- ప్రతి మహిళకు నెలకు రూ.1,500
- ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్...
- భూ హక్కు చట్టం, చెత్త పన్ను రద్దు చేస్తామని ప్రకటన
- మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు సాయం
- విద్యుత్ చార్జీల భారం మోపబోమని హామీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

యువతకు 20 లక్షల ఉద్యోగాలు/నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి... స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000... ప్రతి రైతుకు ఏటా రూ.20,000 వేలు సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1,500 (19 నుంచి 59 సంవత్సరాల వరకూ)... ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్... ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్‌మెంట్ జోన్... బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4 వేల పెన్షన్... స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు... చెత్త పన్ను రద్దు, ఇంటి పన్నులపై సమీక్ష... ఉచిత ఇసుక విధానం... ఫీజు రీయింబర్స్‌మెంట్ నేరుగా కళాశాలలకే చెల్లింపు...

... ఇవీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు మంగళవారం విడుదల చేసిన మేనిఫెస్టోలో కొన్ని ప్రధాన హామీలు



ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తున్న చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, సిద్ధార్థనాథ్‌సింగ్



వైసీపీకి ఓట్లు వేయకపోతే...తాము అమలు చేస్తున్న పథకాలన్నీ తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఆపేస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతూ ఇప్పుడున్న వాటిని మరింత మెరుగ్గా అమలు చేస్తూనే అదనంగా సౌకర్యాలు అందిస్తామని చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు హామీ ఇచ్చారు. ఇటు సంక్షేమం, అటు అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు మేలు చేకూరుస్తామని స్పష్టంగా చెప్పారు. దీనిపై అన్నివర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఇది కదా...మేనిఫెస్టో అనే అభిప్రాయం వినిపిస్తోంది.

ఉండవల్లిలోని తన నివాసంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ ఏపీ ఎన్నికల కో-ఇన్‌చార్జి సిద్ధార్థ్‌నాథ్‌లు ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. కూటమి పార్టీలు సుదీర్ఘ కసరత్తు అనంతరం విడుదల చేసిన ఈ మేనిఫెస్టో ప్రజారంజకంగా ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎన్నికలకు పది నెలల ముందే టీడీపీ 'సూపర్ సిక్స్' పేరుతో తొలివిడత మేనిఫెస్టోను రాజమండ్రిలో ప్రకటించిన సంగతి తెలిసిందే. కూటమిగా ఏర్పడిన తరువాత టీడీపీ, జనసేన, బీజేపీ సుదీర్ఘ కసరత్తు అనంతరం వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించిన తరువాత ఇప్పుడు ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశాయి. అన్ని వర్గాలకు మేలు చేసేవిధంగా మేనిఫెస్టోను రూపొందించాయి.

నిరుద్యోగులకు తీపికబురు

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో వేలాది మంది యువతీ యువకులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రకటనలు ఇవ్వడం లేదు. టీచర్ ట్రైనింగ్ ... మిగతా 8వ పేజీలో

నిరుద్యోగులకు మేలు చేసేలా మేనిఫెస్టో



మెగా డీఎస్సీతోపాటు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) తన మేనిఫెస్టోలో పేర్కొన్నందుకు ఆనందంగా ఉంది. గడిచిన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగులు భారీగా పెరిగిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఏటా నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించడం హర్షనీయం. అలాగే నిరుద్యోగులకు భృతి చెల్లించడం పట్ల ఆనందంగా ఉంది.

- ఎం.శివకుమార్, కాంపిటేటివ్ విద్యార్థి

ఫీజు టెన్షన్ నుంచి విద్యార్థులకు విముక్తి



ఫీజులను కాలేజీ యాజమాన్యాలకే నేరుగా చెల్లించే పాత విధానం తీసుకురావడం వల్ల విద్యార్థులకు మేలు కలుగుతుంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం సకాలంలో విద్యా దీవెన చెల్లించడం లేదు. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులుపడాల్సి వస్తోంది. ప్రభుత్వం చెల్లించలేదని చెప్పినా యాజమాన్యాలు పట్టించు కోవడం లేదు. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలకే ఫీజులు చెల్లిస్తామనడం ఆనందంగా ఉంది.

- డి.దుర్గాప్రసాద్, డిగ్రీ విద్యార్థి

3 సిలిండర్లు ఉచితంతో ఎంతో మేలు



టీడీపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాల్లో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం హామీ...సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుంది. ధరాభారంతో సతమతమవుతున్న తరుణంలో ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తామని చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో పొందుపరచడం సంతోషించదగ్గ విషయం. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది.

- కర్రి వరలక్ష్మి, గృహిణి, గోపాలపట్నం

చెత్త పన్ను రద్దు మంచి నిర్ణయం



వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేయడం చాలా దుర్మార్గం. అన్ని పన్నులూ చెల్లిస్తున్నా, మళ్లీ చెత్త పన్ను అంటూ ప్రత్యేకంగా వేయడం వల్ల పేద, మధ్య తరగతి వారికి భారంగా మారింది. దీన్ని రద్దు చేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నా. ఎవరూ పట్టించుకోవడం లేదు. కూటమి మేనిఫెస్టోలో పన్ను రద్దు చేస్తామని చెప్పడం సంతోషంగా ఉంది.

- ఎస్.అప్పలరాజు, కేటరింగ్ ఉద్యోగి, ఎంవీపీ కాలనీ

ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అంటే ఆనందమే



పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామంటే ఆనందమే. ఇద్దరు పిల్లలు ఉంటే ఇప్పుడు ఫీజుల భారం చాలా ఎక్కువగా ఉంది. ఇద్దరికీ ప్రభుత్వం తరఫున సహాయం అందితే మంచిదేగా. పిల్లల చదువు భారం తల్లిదండ్రులపై ఎంతో కొంత తగ్గుతుంది. ఈ పథకం చాలా బాగుంది. పేద, మధ్య తరగతికి చాలా ఉపయోగపడుతుంది.

- వై.మహాలక్ష్మి, గృహిణి, ఎంవీపీ కాలనీ

డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా బలోపేతం



కూటమి మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ పెంచడం సంతోషించదగ్గ విషయం. మహిళలు తమ కాళ్ల మీద నిలబడి వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే సంఘాలు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి ఉప యోగపడుతుంది.

- బోడేపూడి వెంకటలక్ష్మి, సంఘం సభ్యురాలు, సాగర్‌నగర్

లోక్‌సభకు మూడు యూనిట్లు

ఒక్కో ఈవీఎంలో 16 మందికే అవకాశం

- విశాఖలో 33 మంది పోటీ.. నోటాతో కలిపితే 34
- అందుకే మూడు ఏర్పాటు
- పార్లమెంటుకు 33, ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు 101 మంది పోటీ
- విశాఖ జిల్లా ఓటర్లు 20,12,373 మంది
- పార్లమెంటు నియోజకవర్గ ఓటర్లు 18,70,000 మంది
- ఇంటి వద్ద ఓటింగ్‌కు 1,523 మంది ఆసక్తి
- ఉద్యోగులకు 5,6,7 తేదీల్లో ఏయూలో పోస్టల్ ఓటింగ్
- ఇప్పటివరకూ రూ.13.41 కోట్లు విలువైన వస్తువులు స్వాధీనం
- రాజకీయ పార్టీలపై 54 కేసులు నమోదు
- 271 మంది ఉద్యోగులపై కేసులు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున
- ఎన్నికల బందోబస్తుకు ఆరు వేల మంది పోలీసులు : జాయింట్ సీపీ ఫకీరప్ప

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా ముగించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం విశాఖ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ స్థానాలకు మొత్తం 134 మంది బరిలో ఉన్నారన్నారు. లోక్‌సభకు 33 మంది, ఏడు అసెంబ్లీ స్థానాలకు 101 మంది పోటీలో మిగిలారని వెల్లడించారు. వీరిలో పురుషులు 114 మంది, మహిళలు 20 మంది ఉన్నారన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న పోలింగ్ విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విశాఖ జిల్లాలో 20,12,373 మంది ఓటర్లు, అదే విశాఖ లోక్‌సభ స్థానానికి వచ్చేసరికి 18,70,000 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఓటింగ్ కోసం




సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు

జిల్లాలో 1,941 పోలింగ్ కేంద్రాలు, 50 అనుబంధ పోలింగ్ కేంద్రాలు వెరసి 1991 ఏర్పాటుచేశామన్నారు. ఓటర్లు పెరిగినంత మాత్రాన కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సాధ్యం కాదన్నారు.

పార్లమెంటుకు మూడు బ్యాలెట్ యూనిట్లు

విశాఖ లోక్‌సభ స్థానానికి 33 మంది బరిలో ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్రంలో తిరుపతి తరువాత విశాఖ పార్లమెంటు స్థానానికే అత్యధిక అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వారందరికీ గుర్తులు కేటాయించామన్నారు. ఒక్కో బ్యాలెట్ యంత్రంలో 16 మంది అభ్యర్థుల వివరాలు మాత్రమే నిక్షిప్తం చేసేందుకు అవకాశం ఉందని, విశాఖ పార్లమెంటు స్థానానికి 33 మంది బరిలో ఉన్నారని, నోటాతో కలిపి 34 కావడంతో మూడు బ్యాలెట్ యంత్రాలు అవసరమన్నారు. ఇందుకోసం ఇతర జిల్లాల్లో మిగిలిన బ్యాలెట్ యంత్రాలను జిల్లాకు ... మిగతా 8వ పేజీలో

నేడు పవన్ కళ్యాణ్ రాక



- అచ్యుతాపురం, పెందుర్తి జంక్షన్లలో సభలు
- రేపు నగరంలో రోడ్ షో

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బుధవారం ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఆ పార్టీ తరపున ఎలమంచిలిలో సుందరపు విజయకుమార్, పెందుర్తిలో పంచకర్ల రమేశ్‌బాబు, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు. వారితో పాటు కూటమి అభ్యర్థులకు మద్దతుగా పలు నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. బుధవారం సాయంత్రం మూడు గంటలకు ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలోని అచ్యుతాపురం వెళతారు. అక్కడ సభలో పాల్గొంటారు. ఆ తరువాత సాయంత్రం ఆరు గంటలకు పెందుర్తి జంక్షన్‌లో ఏర్పాటుచేసే సభలో ప్రసంగిస్తారు. రాత్రికి విశాఖపట్నం చేరుకొని విశ్రాంతి తీసుకుంటారు. గురువారం ఉదయం పాలకొండ వెళ్లి అక్కడ ప్రచారం నిర్వహిస్తారు. సాయంత్రానికి తిరిగి విశాఖపట్నం చేరుకొని నగరంలో రోడ్ షో చేస్తారు. మొదట విశాఖ దక్షిణ నియోజక వర్గంలో, ఆ తరువాత కూటమి అభ్యర్థులు విష్ణుకుమార్‌రాజు, గణబాబులు పోటీ చేస్తున్న ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాలు కలిసే ఉండే ప్రాంతాలు, ఆ పై గాజువాక వెళ్లి అక్కడ పల్లా శ్రీనివాసరావు తరఫున ప్రచారం నిర్వహిస్తారని సమాచారం. పార్టీ తరఫున ఈ పర్యటనకు సంబంధించి ఎటువంటి ప్రకటన జారీ చేయకపోవడం గమనార్హం.


పీజీపై వైసీపీ పేచీ!

- పేదలను ఉన్నత విద్యకు దూరం చేసిన సర్కారు
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో కోత
- ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వర్తించని పథకం
- అడ్మిషన్లు లేక కోర్సులను ఎత్తేస్తున్న కాలేజీలు
- వైసీపీ ప్రభుత్వ తీరుపై విద్యార్థుల ఆగ్రహం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'నిరుపేదల ఉన్నత చదువులకు ప్రభుత్వం అండగా ఉం టుంది. అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేస్తాం. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది.' - ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సందర్భాల్లో పలికిన పలుకులివి...

అధికారంలోకి వచ్చిన తరువాత ఈ హామీని పూర్తిగా తుంగలో తొక్కేశారు. నిరుపేదలను ఉన్నత చదువులకు దూరం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించేది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిమితం చేయడంతో వేలాది మంది ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. దీంతో జిల్లాలోని అనేక ప్రైవేటు కాలేజీల్లో పీజీ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. పీజీ చదవాలని ఉన్నప్పటికీ ఫీజు కట్టే స్తోమత లేక వేలాది మంది చదువుకు దూరమయ్యారు. ప్రభుత్వ నిర్ణయంతో అనేక పీజీ కాలేజీల్లో అడ్మిషన్లు భారీగా తగ్గిపోయాయి. పదుల సంఖ్యలో కాలేజీలు కోర్సులను తగ్గించుకుంటూ వస్తున్నాయి.



ఏయూ పరిధిలో 42 పీజీ కాలేజీలు..

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో 42 పీజీ కాలేజీలు ఉన్నాయి. వీటిలో సుమారు 30 కోర్సులు నిర్వహిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులకు కూడా వర్తింపజేసింది. దీంతో ఆయా కాలేజీల్లోని సీట్లన్నీ భర్తీ అయ్యేవి. ఒక్కో కాలేజీ కనీసం ఐదు నుంచి పది కోర్సులు నిర్వహించినా ఒక్కో కోర్సులో 40 నుంచి 50 మంది విద్యార్థులు చేరేవారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిగా రద్దు చేయడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో మూడేళ్లుగా ఒక్కో కాలేజీలో కనీసం 30 శాతం సీట్లు కూడా భర్తీ కావడం లేదని యాజమాన్యాలు వాపోతున్నాయి. ప్రభుత్వ నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థులు పీజీ కోర్సులకు దూరమయ్యారని అధికారులే చెబుతున్నారు. ఉన్నత చదువులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన వైసీపీ అధినేత... అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విషయం మరచిపోయారని విద్యార్థి సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

కోర్సులకు స్వస్తి చెబుతున్న కాలేజీలు..

పీజీ కోర్సులకు జగనన్న విద్యా ... మిగతా 8వ పేజీలో

జన చైతన్యం

- ఎదుగూ బొదుగూ లేని విశాఖ
- మొదటి ముఖ్యమంత్రికి పట్టం కట్టిన జిల్లా!
- అక్కడ వరుసగా రెండోసారి గెలుపొందడం కష్టమే - 10లో

జడ్పీ సమావేశం వాయిదా

- కోరం లేక స్థాయీ సంఘ సమావేశాలూ కూడా...

విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున మంగళవారం జరగాల్సిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదాపడింది. మధ్యాహ్నం సమావేశానికి హాజరైన సభ్యులతో సంతకాలు తీసుకున్న తరువాత వాయిదా వేసినట్టు సీఈవో ఎం.పోలినాయుడు ప్రకటించారు. దీనికి ముందు ఉదయం 10.30 గంటల నుంచి స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. అయితే నిర్ణీత సమయానికి జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, సీఈవో ఎం.పోలినాయుడు సమావేశ మందిరంలో ఆశీనులయ్యారు. పలు శాఖల అధికారులు వచ్చారు. కానీ సమావేశాల నిర్వహణకు అవసరమైన జడ్పీటీసీ సభ్యులు హాజరుకాలేదు. కోరం లేని కారణంగా సమావేశాలు వాయిదా వేసినట్టు సీఈవో తెలిపారు.

పెదజాలారిపేట మత్స్యకారులదే

పెదజాలారిపేట ఎప్పటికీ మత్స్యకారులదేనని, టీడీఆర్‌ల పేరిట దోపిడీని జరగనివ్వమని టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు స్పష్టం చేశారు. గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో టీడీఆర్ పేరిట వైసీపీ నేతల దోపిడీకి సంబంధించి 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలను ప్లకార్డులుగా తీర్చిదిద్ది ప్రదర్శించారు.

- వార్త I పేజీలో




రజకవీధిలో జరిగిన సభలో మాట్లాడుతున్న వంశీకృష్ణ


జనసేనలో చేరిన యువతకు కండువాలు వేస్తున్న వంశీకృష్ణ

అధికార బలంతో మిడిసిపడితే గుణపాఠం తప్పదు

- దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్
- 29 వ వార్డులో వైసీపీ నుంచి పలువురు జనసేనలో చేరిక

మహారాణిపేట, ఏప్రిల్ 30: అధికారం ఉందని మిడిసిపడుతున్న వారికి కాలమే సమాధానం చెబుతుందని వైసీపీ నేతలనుద్దేశించి దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ హితవు పలికారు. 29వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికి వంశీ కృష్ణ కండువాలే కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో కీలకంగా ఉన్న కర్రి చిన్నాతోపాటు పలువురు యువత, కార్య కర్తలు పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, వంశీకృష్ణ గెలుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసీపీనుంచి పలువురు జనసేనలో చేరడడం కూటమి విజయానికి దోహద పడుతుందన్నారు. మరికొంతమంది తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.వైసీపీ పాలనకు త్వరలో చరమగీతం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కందుల నాగరాజు, బొగ్గు శ్రీను దువ్వి గోవింద్, ఎం. శ్రీనివాస్, పి. శివకుమార్, దుర్గా రాంబాయి, యశ్వంత్ సతీష్, సన్నీ, రామ్‌చరణ, శ్రీను, త్రినాద్, సాయి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో రజకులకు న్యాయం

పూర్ణామార్కెట్: రజకులకు కూటమి అధికారంతోనే న్యాయం జరుగుతుందని వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గ్రేటర్ 34 వార్డు రజకవీధిలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రజకులను పూర్తిగా వంచిందిందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే బీసీ వర్గాలకుఅన్నివిధాలుగా మేలు చేస్తుందన్నారు. టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల సంక్షేమంకోసం కూటమి మేనిఫెస్టోలో ప్రాధాన్యం కల్పించిందన్నారు. సీఎంగా చంద్రబాబు అధికారంలోకి తేవాల్సిన అవసరం ఉందని కోరారు. రజకవీధి, పండావీధి ప్రాంతాల్లో వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం చేశారు.యువత మహిళలు పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్: దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధే తన ధ్యేయమని వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం సాయంత్రం కృష్ణాగార్డెన్స్ ఫెడరల్ బ్యాంక్, జూపిటర్ హండా షోరూం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు నాయకులు బత్తిన నవీన్‌కుమార్, శంకరరావు, వేణు, సత్యనారాయణ, కల్యాణ్, గాయత్రిదేవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


కర ప త్రాలు పంపిణీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు


గదను బహుకరిస్తున్న బొడ్డేటి మోహన్

వైసీపీని ఇంటికి పంపించండి

- ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు
- 43వ వార్డులో విస్తృత ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 30: అధికార వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వెంకటేశ్వరకాలనీలో విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే, ఆయనకు బొడ్డేటి మోహన్ గదను బహూకరించారు. అనంతరం విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నా రు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. గతంలో ఏ ప్రభుత్వ పాలనలోలేని విధంగా చెత్త పన్నును వైసీపీ ప్రభుత్వం మాత్రమే విధించిందని చెప్పారు. ఈ స్థితిలో అరాచక పాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు సమష్టిగా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ పాలనలో నగరంలో నగరంలో అనేక ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారన్నారు. అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. భూ కబ్జాలతో సామాన్యుల ఆస్తులకు రక్షణలేకుండా పోతోందన్నారు. గంజాయి మాఫియా అసాంఘిక కార్య కలాపాలు పెరిగాయన్నారు. ఈస్థితలో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే జనాలు మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అలాగే, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్, నాయకులు దేవిశెట్టి వెంకట్, అమ్మాజీ, రాజగిరి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంచమాంబ జాతర

మద్రిపాలెం, ఏప్రిల్ 30: మద్రిపాలెంలోని కుంచమాంబ మారు వారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిరంజీవి, అమర్‌రెడ్డి, అంబటి శైలేష్, షేక్‌బాబ్జీ, అలజంగి కృష్ణ, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గంలో రూ.435 కోట్లతో అభివృద్ధి పనులు

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 30 : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఉత్తర నియోజకవర్గంలో రూ.435 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఉత్తరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు తెలిపారు. గ్రేటర్ 46వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో కస్తూరినగర్ -1, 2, తాటిచెట్లపాలెం జంక్షన్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. అనంతరం మాట్లాడుతూ రూ.1500 కోట్ల విలువైన రహేజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ ఈ ప్రాంతంలో తీసుకువచ్చినట్టు వివరించారు. దీని ద్వారా 15వేల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయన్నారు. ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, సేనాపతి అప్పారావు, నాయకులు పాల్గొన్నారు. కైలాసపురం డీఎల్బీ మైదానంలో కేకే రాజు మంగళవారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు, బాక్సింగ్ కోచ్‌లు, వాకర్స్‌తో ముచ్చటించారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నాయకులు జీవీ రవిరాజు తదితరులు పాల్గొన్నారు. ఏక్యూజే అధినేత, వైసీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూక్ జన్మదినం సందర్భంగా ఆయనను కేకే రాజు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ బర్కత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లకు నమస్కరిస్తున్న కేకే రాజు

సీతమ్మధార: స్థానిక రైతుబజారు సమీపంలోని ఆక్సిజన్ టవర్స్‌లో కేకే రాజు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి వైసీపీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వవేసి వైసీపీని గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఇన్ఫంట్ చర్చిని సందర్శించారు. ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ వర్గీజ్ చెప్రేత్, ప్రేమ్, ఫాతిమా రాణి, నిఖిలేష్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు పాయకరావుపేటలో సీఎం జగన్ పర్యటన

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం జిల్లాకు రానున్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఉదయం 11కు జరిగే ఎన్నికల ప్రచార సభకు హాజరై మధ్యాహ్నం 12కు అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పాయకరావుపేట చేరుకుంటారు. 2గంటలకు అక్కడి సూర్యామహల్ జంక్షన్‌లో జరిగే సభలో ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు వెళతారు.

జనరంజకం

... 7వ పేజీ తరువాయి

పూర్తిచేసిన వారికి డీఎస్సీ పరీక్షలు నిర్వహించడం లేదు. టీడీపీ హయాంలో ఇచ్చిన నిరుద్యోగ భృతిని నిలిపివేశారు. వీరందరికీ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో ఊరట కలిగించింది. రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అప్పటివరకూ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు.ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి, దానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు.వీటివల్ల ఎన్నో లక్షల కుటుంబాలకుమేలు జరుగుతుంది.

చెత్త పన్ను రద్దు..ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు

దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి చెత్తపై పన్ను వేశారు. కూటమి అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తామని చంద్రబాబునాయుడు వెల్లడించారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఇంటింటికీ పథకం

ప్రతి ఇంటికీ అన్నిరకాల పథకాలు అందేలా చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారు. రక్షిత నీటి కోసం ప్రతి ఇంటికి కుళాయి వేయిస్తామని చంద్రబాబు ప్రకటించారు. గ్యాస్ సిలెండర్ల ధరలు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలు జిల్లా పరిధిలో ఎక్కడికి బస్సులో వెళ్లినా టికెట్ తీసుకోవలసిన అవసరం లేదని, ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటి పైకప్పుపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు.

మహిళకు వందనం

ప్రతి మహిళకు 19 నుంచి 59 ఏళ్ల వారికి నెలకు రూ.1,500 ఇస్తామన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏడాదికి రూ.18,500 మాత్రమే ఇస్తోంది. అది కూడా 45 ఏళ్ల దాటిన వారికి 'చేయూత' పేరుతో ఇస్తోంది. చంద్రబాబునాయుడు అలా కాకుండా 19 ఏళ్ల నుంచి ఈ పథకం వర్తింపజేయనున్నారు. నెల నెలా డబ్బులు అందుతాయి. ఇంకా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద రూ.1,500 అందిస్తామని ప్రకటించారు. వృద్ధాప్య పెన్షన్ రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం కింద ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ.15 వేలు ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి అందించనున్నట్టు తెలిపారు. వలంటీర్లకు గౌరవ వేతనం రూ.10 వేలు, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని, బీసీల కోసం రక్షణ చట్టాన్ని తేనున్నట్టు ప్రకటించారు. అందరికీ గూడు నినాదంతో పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం అందించడమే కాకుండా నాణ్యమైన ఇల్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు.ప్రతి ఇంటికీ ఉచిత మంచినీటి కొళాయిల ఏర్పాటు, చేనేతకు 200 యూనిట్లు, మర మగ్గాలుంటే 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నట్టు తెలిపారు.తాముఅధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టం చేశారు.

మత్స్యకారులకు రూ.20 వేలు

ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులకు ఏడాకి రూ.10 వేలు మాత్రమే లబ్ధి అందిస్తోంది. చేపల వేట నిషేధ సమయంలో 45 రోజులకు భృతి కింద ఈ మొత్తం ఇస్తోంది. చంద్రబాబునాయుడు దీనిని రెట్టింపు చేసి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో మత్స్యకారులందరికీ దీని వల్ల మేలు జరుగుతుంది.

దివ్యాంగుల క్రికెట్ చాంప్ సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్

విశాఖపట్నం, ఏప్రిల్ 30: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఆంధ్ర క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ డిసెబుల్డ్ అసోసియేషన్ నిర్వహించిన ఇంటర్ జోనల్ దివ్యాంగుల క్రికెట్ టోర్నీలో సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. సౌత్‌జోన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్స్‌లో సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ ఐదు వికెట్ల తేడాతో సౌత్‌జోన్ రాయల్స్‌పై విజయం సాధించింది. ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాధరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. వీల్‌చైర్ కేటగిరి మెంబరు ఎస్.సుబ్బారావు, దివ్యాంగుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, ప్రో కబడ్డీ తెలుగు టైటాన్స్ సీఈవో త్రినాధరెడ్డి పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీ అందిస్తున్న ఏసీఏ కార్యదర్శి

ఈవీఎంల పనితీరుపై అవగాహన

సీతమ్మధార, ఏప్రిల్ 30: సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంలు సిద్ధం చేయడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ శ్రీరామమూర్తి ఈవీఎం రాండమేషన్, ఈవీఎం పనితీరుపై పలు సూచనలు చేసి శిక్షణ ఇచ్చారు. బ్యాలెటింగ్ యూనిట్, కంట్రోల్ యూనిట్ , అదే విధంగా ఓటు ఎవరికి వేశామని, ఏ గుర్తుకు వేసారో తెలయచేయడానికి వీవీ ప్యాడ్‌లు, పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఎంఎస్ పాల్గొన్నారు.


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న రిటర్నింగర్ అధికారి అఖిల

మహారాణిపేట, ఏప్రిల్ 30: దక్షిణ నియోజకవర్గంలో ఈవీఎంల ర్యాం డమైజేషన్ పూర్తయినట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. మంగళవారం చిన్నగదిలిలోని ఈవీఎం గోదాముల వద్ద వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో సప్లమెంటరీ రాండమైజేషన్ కార్యక్రమం జరిగింది. ఏ ప్రిల్ 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ జరిగిన అనంతరం దక్షిణ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అ ధికారులు అంచ నావేశారు. ఈ నేపథ్యంలో 20 శాతం రిజర్వుతో పాటు 284 బ్యాలెట్ యూ నిట్లు అవసరమని గుర్తించారు. అందుకు అవసరమైన ఈవీఎంలను పొందేందుకు సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమం లో నోడల్ అధికారి టి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభకు మూడు యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

రప్పిస్తున్నామన్నారు. బరిలో 33 మంది ఉండడంతో పోలింగ్ రోజున ఏర్పాటుచేసే మూడు బ్యాలెట్ యంత్రాల్లో అభ్యర్థులను పరిశీలించి ఓటు వేయాల్సి ఉన్నందున కొంత ఆలస్యమవుతుందని పేర్కొన్నారు. 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ రెండు కేటగిరీల్లో సుమారు 25 వేల మంది ఉంటారని, కానీ 1,523 మంది మాత్రమే సమ్మతి తెలిపారన్నారు. వచ్చే నెల 7,8 తేదీల్లో ఇంటి నుంచి ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఒకవేళ ఆ రెండు రోజుల్లో ఏ కారణంతోనైనా ఓటర్లు అందుబాటులో లేకపోతే తొమ్మిదో తేదీన మరోసారి అవకాశం కల్పిస్తామన్నారు. ఏడుగురు సభ్యులతో కూడిన బృందం ప్రతి ఇంటికీ బ్యాలెట్ యంత్రం, వీవీ ప్యాటుతో వెళ్లి ఓటింగ్ నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరపున ఏజెంట్లు పాల్గొంటారని తెలిపారు. ఇంటి నుంచి ఓటింగ్‌కు ముందుగా సమాచారం అందిస్తామని చెప్పారు.

మే 5,6,7,8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే నెల 5,6,7 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. విశాఖ జిల్లాలో ఓటు హక్కు కలిగిన 11,220 మందికి, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి విశాఖలో పనిచేస్తున్న 5,626 మందికి ఇప్పటికే పోస్టల్ ఓటింగ్ కోసం ఫారం-12(డి) అందజేశామన్నారు. పోలీస్, రవాణా, ఇతర అత్యవసర సేవల విభాగాల్లో పనిచేసే వారికి వచ్చే నెల 7,8 తేదీలలో ఏయూలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతుందన్నారు.

రూ.13.41 కోట్లు నగదు, వస్తువులు స్వాధీనం

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినప్ప నుంచి ఇప్పటివరకూ రూ.13.41 కోట్ల నగదు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. దీంట్లో రూ.3.54 కోట్ల నగదు, బంగారం, గృహోపకరణాలు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 171 కేసులు నమోదుచేయగా వాటిలో 170 కేసులు రిజిస్టర్ చేయగా ఒకటి ఇంకా దర్యాప్తులో ఉందన్నారు. సీ విజిల్‌లో 562 ఫిర్యాదులు రాగా వాటిలో 417 ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించామన్నారు. ఎన్ని కల నియమావళి ఉల్లంఘించిన 271 మందిలో ఎక్కువ మంది వలంటీర్లు ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలపై 54 కేసులు నమోదుచేయగా వాటిలో ఎక్కువగా వైసీపీపై 18, టీడీపీపై ఏడు, జనసేనపై నాలుగు ఉన్నాయన్నారు. సింగిల్ విండో డెస్క్ ద్వారా 351 దరఖాస్తులు రాగా 276 దరఖాస్తు లను నిర్ణీత సమయంలో అనుమతించగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

ఆరు వేల మంది పోలీసులతో బందోబస్తు - జాయింట్ సీపీ ఫకీరప్ప

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఆరు వేల మంది పోలీసులను వినియోగించనున్నట్టు జాయింట్ సీపీ ఫకీరప్ప తెలిపారు. నగర పోలీసులతో పాటు రాష్ట్ర సర్వీసులలో ఉన్న వివిధ విభాగాలకు చెందినవారు, ఎనిమిది కంపెనీల పారామిలటరీ దళాలు, రిటైర్డు పోలీసులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు క్రమబద్ధీకరణ, ఇతర అవసరాలకు ఎన్‌సీసీ, జాతీయ సేవాదళం సేవలు వినియోగించుకుంటామని చెప్పారు.

బిల్డర్ల ఇష్టారాజ్యం!

- ఎన్నికల విధుల్లో అధికారులు
- ఇదే అదనుగా ఇష్టారీతిగా బహుళ అంతస్తుల నిర్మాణాలు
- రహదారులపై మెటీరియల్‌తో రాకపోకలకు అవస్థ

మురళీనగర్, ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల హడావిడిలో ప్రభుత్వ ఉద్యోగుల నిమగ్నం కావడం బిల్డర్లకు వరంగా మారుతోంది. ఇదే అవకాశంగా ఉత్తర నియోజకవర్గంలో అదనపు బహుళఅంతస్థుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా సాగిస్తున్నారు. పని ప్రదేశాల్లో కనీస నిబంధనలు పాటించడంలేదు. మేయరు వార్డుల వారీగా గతంలో విధులు నిర్వర్తించిన చైన్‌మెన్ సిబ్బందిని రద్దు చేశారు. ప్రస్తుతం ఉన్న నలుగురైదుగురు చైన్‌మెన్‌లను ఆఫీసు విధుల్లో పరిమితికావడంతో క్షేత్రస్థాయిలో అవినీతిపెచ్చురిల్లుతోంది. సచివాలయాల వారీగా వార్డుల్లో బిల్డర్ల ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు ఊతమిస్తోంది. గ్రేటరు 50వ వార్డులో ఓ బిల్డరు ఏకంగా సైట్‌సెట్ బ్యాక్ నిబంధనలు గానీ, అదనపు అంతస్తులు వేసేటపుడు జీవీఎంసీ దాఖలు చేయాల్సిన టీడీఆర్ పత్రాలు, చలానా తదితర నిబంధనలు పాటించకుండా సచివాలయ భవనం పక్కనే పనులు చేసుకుపోతున్నారు. ఈ సైట్ వద్ద మెటీరియల్ డంపింగ్‌తో ఉడాకాలనీలో రోడ్డుపై ఇసుక, రాళ్ల పిక్క వచ్చి చిందరవందరగా ఉంది. దీంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు సచివాలయ సిబ్బందికి ఫిర్యాదుచేస్తున్నా కనీస చర్యలు లేవు. మురళీనగర్, ఎన్‌జీజీఓస్ కాలనీల్లోనూ 22ఏ జీవోలో ఉన్న సమస్యాత్మక స్థలాల్లోనూ మరికొందరు బిల్డర్లు జీవీఎంసీకి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతు, అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. అయినా, జోన్ -5 జీవీఎంసీ అధికారులు, క్షేత్రస్థాయి సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కరువవుతోంది. స్మార్ట్ సిటీ పేరిట నిబంధనలు, మాస్టర్ ప్లాన్ లెక్కలు రూపొందించడమే గానీ, క్షేత్రస్థాయిలో కనీస తనిఖీలు లేక ఇరుకు రోడ్లలోనూ బహుళ అంతస్థులతో బిల్డర్లువ్యాపారాలు నడిపించేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.


ఉడాకాలనీలో ఓ బిల్డింగ్ ఎదుట రోడ్డుపై ఇసుక, రాయి


కాలువ గట్లు దాటించి రోడ్డుపై బిల్డింగ్ చుట్టూ నిర్మించిన డివైడరు

పీజీపై వైసీపీ పేచీ!

... 7వ పేజీ తరువాయి

దీవెన వర్తించకపోవడంతో కాలేజీల్లో అడ్మిషన్లు తగ్గాయి. కొన్ని కోర్సుల్లో కనీసం పది శాతం కూడా అడ్మిషన్లు లేవని యాజమాన్యాలు చెబుతున్నాయి. కోర్సుల నిర్వహణతో ఉపయోగం లేకపో వడంతో అనేక కాలేజీలు పలు కోర్సులకు స్వస్తి పలికాయి. రెండేళ్లలో సుమారు 15 కాలేజీలు మూడు నుంచి ఐదు కోర్సులను తగ్గించుకున్నాయంటే అడ్మిషన్లు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 2023-24 విద్యా సంవత్సరంలోనే సుమారు పది కాలేజీలు 14 కోర్సుల్లో అడ్మిషన్లకు దూరంగా ఉన్నాయి. ప్రైవేటు కాలేజీల్లో పీజీ పూర్తిచేయాలంటే ఏడాదికి కనీసం రూ.30 వేలు ఫీజు, మరో రూ.20 వేల వరకు పుస్తకాలు, ఇతర ఖర్చులు ఉంటాయి. ఇది నిరుపేద విద్యార్థులకు మోయలేని ఆర్థిక భారం. దీంతో వారంతా ప్రత్యామ్నాయ కోర్సులు, వృత్తుల్లో చేరిపోయి.. ఉన్నత చదువు చదవాలన్న కలను చంపుకుంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పీజీ చదవాలన్న కల కలగానే మిగిలిపోయిందని పలువురు పేర్కొంటున్నారు. కాగా ప్రస్తుతం పీజీ కోర్సుల్లో చేరుతున్న వారిలో దాదాపు 90 శాతం మంది అప్పులు చేసి మరీ చదువుకు కొనసాగిస్తున్నారు. తమ కలను చంపుకోలేక...కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెట్టి చదువుతున్నామని, గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా...ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కొనసాగించాయని, కానీ వైసీపీ పనికిమాలిన నిర్ణయం తీసుకుందని విమర్శిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్‌కి గాజుగ్లాసు గుర్తు

సీతమ్మధార, ఏప్రిల్ 30: ఉత్తర, తూర్పు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఇం డిపెండెంట్‌గా నామినేషన్ వేసిన వడ్డి శిరీషకు ఈరెండుచోట్లా అధికారులు గాజుగ్లాస్ గుర్తును కేటాయించారు. ఉత్తరంలో ఇండిపెండెంట్లకు నిర్వహించిన డ్రాలో శిరీషకు గాజు గ్లాస్ గుర్తు రాగా, తూ ర్పులో నియామకంలో భాగంగానే ఇదే గుర్తు వచ్చింది. సీతమ్మధారలోని రిటర్నింగ్ కార్యాలయానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తనకు గాజు గ్లాస్ గుర్తు రావడం చాలా ఆనందంగా ఉందని, కూటమినుంచి తన సీటు రాకపోయినా గాజు గ్లాస్ రావడం శుభసూచికంగా భావిస్తున్నానన్నారు. జనసేన పార్టీ అంటే తనకు అభిమానమే అని ఆమె పేర్కొన్నారు.ఈ పత్రాలను ఆమె చూపించారు.



హోమంలో పాల్గొన్న కరణంరెడ్డి నరసింగరావు, తదితరులు

ఘనంగా రామాలయ వార్షికోత్సవం

గాజువాక, ఏప్రిల్ 30: ఇక్కడి పాతకర్నవాని పాలెంలో రామాలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన విశేష పూజలు, హోమంలో బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దంపతులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి అప్పారావు మరిడమ్మ, కరణం కనకారావు, జి.దేముడు, కె.రాము, రామకృష్ణ, మణి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత విశాఖ పార్లమెంటు కార్యదర్శిగా కాశీనాథ్

మల్కాపురం, ఏప్రిల్ 30: పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఉరుకూటి వెంకట కాశీనాథ్‌ను తెలుగు యువత విశాఖ పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శిగా నియమిస్తూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు ఈ బాధ్యతలను కాశీనాథ్‌కు అప్పగించినట్టు బాబ్జీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న దర్శకుడు దివాకర్

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 30: ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని సినీ దర్శకుడు డి.దివాకర్ పట్నాయిక్ అన్నారు. 87వ వార్డు పరిధి సంతమామిడితోటలో కూర్మన్నపాలెం శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఇళ్లల్లో ప్లాస్టిక్‌ను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓబీసి సాధనకు ప్రభుత్వాలు సుముఖంగా ఉన్నాయన్నారు. కాలుష్య నివారణకు అందరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.సత్యారావు, గంగవరం గోపి, జి.రమేశ్, జనార్ధన, పట్నాయిక్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'వారాహి యాత్రను సక్సెస్ చేయాలి'

అగనంపూడి, ఏప్రిల్ 30: జనసేన పార్టీ అధినేత ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెందుర్తి, ఎలమంచిలిల్లో బుధవారం చేపట్టనున్న వారాహి యాత్రను విజయవంతం చేయాలని 79వ వార్డు పార్టీ నాయకుడు సర్వసిద్ధి సన్యాసిరాజు కోరారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ ప్రచారం

మల్కాపురం, ఏప్రిల్ 30: ఇండియా కూటమి అభ్యర్థిగా పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అత్తిలి విమలను గెలిపించాలని కోరుతూ సీపీఐ నాయకులు మంగళవారం శ్రీహరిపురంలో ప్రచారం చేశారు. బీజేపీ, టీడీపీ, వైసీపీ, జనసేన.. అన్నీ ఒకే తరహా పార్టీలని, వీటివల్ల ప్రజల భవిష్యత్తు నాశనమవుతుందని పేర్కొన్నారు. దేశంతో పాటు రాష్ట్రం బాగుండాలంటే ప్రజలందరూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడాల రాంబాబు, డి.గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్లీ వచ్చింది :** శ్రీకన్య రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 23, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 30, క్యాబేజీ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళదుంపలు 26, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 144, మునక్కాడలు (కిలో) 34, బరబాటి 30, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 28, దోసకాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 48, కీరదోస 28, క్యాప్సికమ్ 52, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడుచిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 120
ఫారం ధర	-- 140
విత్ స్కిన్	-- 250
స్కిన్‌లెస్	-- 260

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



ఆనంద్‌కుమార్‌కు గుమ్మడికాయలతో హారతులిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు



కొత్తనక్కవానిపాలెంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

గెలిపిస్తే అందుబాటులో ఉంటూ సేవలందిస్తా

ప్రజాసేవ చేయాలనే తపనతోనే రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నా..

వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం, ఏప్రిల్ 30: ఒక్క అవకాశం ఇచ్చి ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని వైసీపీ పశ్చిమ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 89వ వార్డు పరిధి కొత్తపాలెం నాగేంద్రకాలనీలో మంగళవారం ఉదయం ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఒక్క అవకాశమిచ్చి తనకు విజయాన్ని అందిస్తే నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. ప్రజాసేవ చేయాలనే తపనతోనే రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయ లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. వైసీపీ అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో



ఓటర్లకు మేనిఫెస్టో పత్రాలను అందజేస్తున్న ఆడారి మాలతి

వైసీపీ వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి గోపి, నాయకులు దొడ్డి కిరణ్, అయితంశెట్టి కోటేశ్వరరావు, ఆళ్ల పైడిరాజు, జి.మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నమ్మశక్యంగా లేని టీడీపీ మేనిఫెస్టో

మల్కాపురం: వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో నమ్మశక్యంగా ఉంటే.. టీడీపీది అలా లేదనే భావన ప్రజలకు కలుగుతుందని పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తనక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయంలో 63వ వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌కు ఒక్కరికే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే సత్తా ఉందన్నారు. జూన్ నాలుగున వైసీపీ విజయంతో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చినట్టేనన్నారు. నియోజకవర్గంలో ఉన్న అనేక సమస్యలను తాను గుర్తించానని, తనను గెలిపిస్తే దశలవారీగా వాటిని పరిష్కరిస్తానన్నారు. టీడీపీ తప్పుడు ప్రచారాలను నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు రెహమాన్, ఉమారాణి, నాయకులు కె.బద్రీనాథ్, పి.రామ్మోహన్‌రెడ్డి, ఎస్.సురేశ్, భోగవిల్లి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

61వ వార్డులో 'ఆడారి' సోదరి ప్రచారం

గ్రేటర్ 61వ వార్డు రజకవీధి, తదితర ప్రాంతాల్లో ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి, ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి ప్రచారం చేశారు. వైసీపీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, అందువల్ల ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతల సుధ, నాయకులు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణ రాజు (వాసు), తదితరులు పాల్గొన్నారు.

57వ వార్డులో 'ఆడారి' సతీమణి మాలతి..

ఆర్పీ పేట, (కంచరపాలెం): పశ్చిమ నియోజకవర్గంలో రూ.కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన తన భర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఆదరించి గెలిపించవలసిందిగా ఆయన సతీమణి మాలతి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 57వ వార్డు పరిధి సుభాశ్‌నగర్‌లో కార్పొరేటర్ ముర్రు వాణీనానాజీ ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. మాలతి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేయడంతో పాటు ఆనంద్‌కుమార్‌కు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.



బూత్ ఇన్‌చార్జిల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు



87వ వార్డులో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

వైసీపీ అరాచకాలను తిప్పికొట్టాలి

బూత్ ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేసిన టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 30: రాష్ట్ర ప్రజలను దోచుకుని దాచుకున్న అవినీతి సొమ్ముతో వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడేందుకు సిద్ధంగా ఉన్నారని, దీనిని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ బూత్ ఇన్‌చార్జిలకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాజువాకలో టీడీపీ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడడమే తన జీవిత లక్ష్యమని, ఇందుకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమన్నారు. వైసీపీ నేతలు ధన బలాన్ని నమ్ముకుంటే తాను ప్రజా బలాన్ని నమ్ముకున్నానన్నారు. ఇంటింటికీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించాలని కోరారు. వైసీపీ దుర్మార్గ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించడానికి కంకణం కట్టుకోవాలన్నారు. గాజువాక ప్రజలకు అందుబాటులో లేని గుడ్డు మంత్రిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర పరిశీలకుడు ఎంవీ చౌదరి, కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, మొల్లి ముత్యాలనాయుడు, నాయకులు ఎ.దీప్తి, బలగ బాలు నాయుడు, పెంటిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి నూకలు చెల్లే సమయం ఆసన్నం

కూర్మన్నపాలెం: వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లే సమయం ఆసన్నమైందని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 87వ వార్డు పరిధి అప్పికొండ కాలనీలో మంగళవారం రాత్రి మాజీ కార్పొరేటర్ గొర్లె వెంకునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు గడువు పన్నెండు రోజులే ఉన్నందున కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను, మేనిఫెస్టోలోని అంశాలను వివరించాలని కోరారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అవిశ్రాంతంగా సైనికుల్లా పని చేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా ఎం.శ్రీభరత్‌ను సైకిలు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలను వంచించడంలో బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్ అని విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలపై రూ.56 వేల కోట్ల పన్నుల భారాన్ని వేశారన్నారు. ప్రజలకు ఈతకాయలు పంపిణీ చేసి, వారి వద్ద నుంచి పన్నుల రూపంలో తాటికాయలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన విషయాన్ని అందరూ గ్రహించారన్నారు. ప్రజలంతా తమ ఆవేశాన్ని, ఆవేదనను మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు రూపంలో తీర్చుకోవాలన్నారు. మాజీ కార్పొరేటర్ గొర్లె వెంకునాయుడు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి టీడీపీ పెట్టింది పేరున్నారు. ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీగా శ్రీభరత్ గెలుపు కోసం అందరం సమష్టిగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రానికి సహకరిస్తున్న పార్టీలకు చరమగీతం పాడాలి

ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకుడు శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 30: కార్మిక, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న పార్టీలకు చరమగీతం పాడాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1,173వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రైవేటీకరణే ధ్యేయంగా ఉక్కు ఉత్పత్తిని తగ్గిస్తూ గంగవరం పోర్టులో ప్రభుత్వానికి ఉన్న వాటాను కూడా అదానీకి విక్రయించి ప్రజల



సమావేశంలో మాట్లాడుతున్న వరసాల శ్రీనివాసరావు

జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ఇప్పుడు నిస్సిగ్గుగా ఓట్లు అడుగుతున్న పార్టీలకు ప్రజలు, ఉక్కు కార్మికులు తగిన బుద్ధి చెబుతారన్నారు. కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడమే మోదీ ధ్యేయంగా మారిందని, ప్రజలంతా ఐక్యంగా ఉన్నప్పుడే దేశ సంపదను పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందన్నారు. నాయకుడు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసి, నష్టాలను సాకుగా చూసేందుకు కేంద్రం చేస్తున్న ఎత్తుగడలకు ఇక్కడి యాజమాన్యం సహకరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



వార్షిక శిక్షణ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎండీ అతుల్‌భట్, తదితరులు

స్టీల్‌ప్లాంట్ శిక్షణ విభాగం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 30: స్టీల్‌ప్లాంట్ శిక్షణ విభాగం వార్షిక క్యాలెండర్‌ను మంగళవారం సీఎండీ అతుల్‌భట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, ఉక్కు ఉద్యోగులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు ఎల్అండ్‌డీసీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. జీఎం (ట్రైనింగ్) ఎస్.భాను మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, కంప్యూటర్, భద్రత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్) ఎస్‌సీ పాండే, ఉక్కు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన 'పల్లా'

అగనంపూడి, ఏప్రిల్ 30: అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీడీపీ 79వ వార్డు ప్రధాన కార్యదర్శి బొబ్బరి సూర్యను మంగళవారం గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పరామర్శించారు. పాత అగనంపూడిలో గల సూర్య ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి పల్లా అడిగి తెలుసుకోవడంతో పాటు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, నాయకులు కె.సత్యారావు, ఎం.విజయ్, ఎస్.సింహాచలం, వెంకటరావు, తదితరులు ఉన్నారు.

'మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం'

పెదగంట్యాడ, ఏప్రిల్ 30: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చినట్టు రాష్ట్ర మత్స్యకార సంఘాల నెట్ వర్క్ (ఫిష్‌కాన్) రాష్ట్ర అధ్యక్షుడు కె.శివాజీ, కార్యదర్శి ఎ.దాసు తెలిపారు. ఇటీవల లోకేశ్‌ను కలిసి మత్స్యకారుల సమస్యలు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు.



టీడీపీ 86వ వార్డు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కూటమి నాయకులు

'కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి'

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 30: తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ల గెలుపు కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జనసేన వార్డు ఇన్‌చార్జి కాదా శ్రీను అన్నారు. టీడీపీ 86వ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పార్టీ కార్యాలయంలో కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను, టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో పన్నుల బాదుడు, నిత్యావసర సరకుల ధరల దరువుతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు వేగుంట శ్రీనివాస్, త్రినాథ్, వెంకటేశ్, బొబ్బిలి శ్రీను, గణపతి, తులసి, బుజ్జమ్మ, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టో పట్ల బీజేపీ మహిళల హర్షం

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 30: కూటమి మేనిఫెస్టో పట్ల బీజేపీ మహిళా నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పలు ప్రాంతాల్లో మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. విశాఖ ఎంపీగా శ్రీభరత్‌ను, గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావులను గెలుపించుకుంటామని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో డి.పావని, అన్నపూర్ణ, రమాదేవి, రాధాదేవి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సత్కారం

వేపగుంట, ఏప్రిల్ 30: వేపగుంట జోనల్ కార్యాలయంలో పదవీ విరమణ చేసిన 94వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.అప్పలనాయుడును అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఏఎంహెచ్‌వో కృష్ణంరాజు, శానిటరీ సూపర్‌వైజర్ కేవీ రమణలు అప్పలనాయుడు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పంచకర్ల రమేశ్‌బాబు

పవన్ సభను సక్సెస్ చేయాలి

జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, ఏప్రిల్ 30: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ వారాహి యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం పెందుర్తిలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. సుజాతగనగర్‌లోని దాట్ల మాన్సాస్‌లో మంగళవారం కూటమి ముఖ్య నాయకులు, జనసేన కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పరవాడ, పెందుర్తి, సబ్బవరం మండలాల నుంచి పెద్దఎత్తున జన సమీకరణ చేయడంపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో సుమారు యాభై వేలకు తగ్గకుండా జనసమీకరణ చేయాలని నిర్ణయించారు. సాయంత్రం నాలుగు గంటలకు పెందుర్తి కూడలిలో బహిరంగ సభ జరుగుతుందని, పవన్‌కల్యాణ్ రాక కోసం సరిపల్లి భాష్యం స్కూల్ సమీపంలో హెలీప్యాడ్‌ను సిద్ధం చేశామన్నారు. అక్కడ నుంచి ఆయన రోడ్డు మార్గం గుండా సభాస్థలికి చేరుకుంటారన్నారు. హెలీప్యాడ్ నుంచి పవన్‌ను బైక్ ర్యాలీతో జనసైనికులు స్వాగతిస్తారన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు పీలా శ్రీనివాసరావు, శ్రీనివాసులనాయుడు, సీఎం రమేశ్ సోదరుడు రాజేంద్ర, అయిత సింహాచలం, పిన్నింటి వరలక్ష్మి, గొర్లె రామునాయుడు, మధు, సోమశేఖర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు



జనసేనలో చేరిన రజక కుటుంబాలతో పంచకర్ల రమేశ్‌బాబు

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

వేపగుంట: ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నందున కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. 93వ వార్డు పరిధి శ్రీనివాసనగర్, ప్రహ్లాదపురానికి చెందిన 25 రజక కుటుంబాలు మంగళవారం నాయుడుతోటలోని భారతి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పంచకర్ల సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే తమ పార్టీలో చేరినట్టు ప్రచారం చేసుకోవడం భావ్యం కాదన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలుసుకున్న వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేనలో చేరిన పలువురు మాట్లాడుతూ కుల సంఘాల సమస్యలపై ఎమ్మెల్యేను కలిసేందుకు వెళితే తమపై బలవంతంగా వైసీపీ కండువాలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, నాయకులు గంగ వరహాలు, కర్రి నూకరాజు, ఎర్రా నాగరాజు, ఆదిబాబు, సురేశ్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా బుచ్చిరాజుపాలెంలో మాట్లాడుతున్న గణబాబు

ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనుడు జగన్

తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు

ఎన్.ఎ.డి.జంక్షన్, ఏప్రిల్ 30: ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చిన ఘనుడు సీఎం జగన్ అని, ఆయన నుంచి యువతను, రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించవలసిందిగా తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. 90వ వార్డు పరిధిలోని బుచ్చిరాజుపాలెం, గాంధీనగర్, జయప్రకాశ్‌నగర్, చినబుచ్చిరాజుపాలెం, బాజీ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి ఆయన కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ రూ.13 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా, మోదీని ప్రధానిగా చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐదేళ్లలో చెత్తపన్ను, ఇళ్ల పన్ను, కరెంట్ చార్జీలను విపరీతంగా పెంచి జగన్ సామాన్య ప్రజల నడ్డి విరిచారని మండిపడ్డారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని గణబాబు వివరించారు. ముందుగా బాజీ జంక్షన్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి స్థానికంగా ఉన్న ముత్యమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ, నాయకులు ఎలమంచిలి ప్రసాద్, మళ్ల అప్పారావు, నరవ పైడిరాజు, అనూష, అంగ ప్రశాంతి, వి.శ్రీనివాస్, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న గణబాబు, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ప్రతినిధులు

గోపాలపట్నం: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం వంటిదని టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఓట్ ఫర్ బెటర్ ఫ్యూచర్ పోస్టరును పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, దేశ ప్రజల బంగారు భవిష్యత్తును నిర్ణయించేది ఓటేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా బొర్రమాంబ మారువారం పండుగ

అగనంపూడి, ఏప్రిల్ 30: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత బొర్రమాంబ అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి పసుపు కుంకుమలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తా గణేశ్, స్థానిక నాయకులు కరణం సత్యారావు, ఎం.నరసింగరావు, జి.రాజు, సీహెచ్ కనకరాజు, శ్రీను, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


రజకవీధిలో జరిగిన సభలో మాట్లాడుతున్న వంశీకృష్ణ


జనసేనలో చేరిన యువతకు కండువాలు వేస్తున్న వంశీకృష్ణ

అధికార బలంతో మిడిసిపడితే గుణపాఠం తప్పదు

» దక్షిణ నియోజకవర్గం కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

» 29 వ వార్డులో వైసీపీ నుంచి పలువురు జనసేనలో చేరిక

మహారాణిపేట, ఏప్రిల్ 30: అధికారం ఉందని మిడిసిపడుతున్న వారికి కాలమే సమాధానం చెబుతుందని వైసీపీ నేతలనుద్దేశించి దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ హితవు పలికారు. 29వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారికి వంశీ కృష్ణ కండువాలే కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో కీలకంగా ఉన్న కర్రి చిన్నాతోపాటు పలువురు యువత, కార్య కర్తలు పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, వంశీకృష్ణ గెలుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసీపీనుంచి పలువురు జనసేనలో చేరడడం కూటమి విజయానికి దోహద పడుతుందన్నారు. మరికొంతమంది తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.వైసీపీ పాలనకు త్వరలో చరమగీతం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కందుల నాగరాజు, బొగ్గు శ్రీను దువ్వి గోవింద్, ఎం. శ్రీనివాస్, పి. శివకుమార్, దుర్గా రాంబాయి, యశ్వంత్ సతీష్, సన్నీ, రామ్‌చరణ, శ్రీను, త్రినాద్, సాయి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో రజకులకు న్యాయం

పూర్ణామార్కెట్: రజకులకు కూటమి అధికారంతోనే న్యాయం జరుగుతుందని వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గ్రేటర్ 34 వార్డు రజకవీధిలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రజకులను పూర్తిగా వంచిందిందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే బీసీ వర్గాలకుఅన్నివిధాలుగా మేలు చేస్తుందన్నారు. టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల సంక్షేమంకోసం కూటమి మేనిఫెస్టోలో ప్రాధాన్యం కల్పించిందన్నారు. సీఎంగా చంద్రబాబు అధికారంలోకి తేవాల్సిన అవసరం ఉందని కోరారు. రజకవీధి, పండావీధి ప్రాంతాల్లో వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం చేశారు.యువత మహిళలు పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్: దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధే తన ధ్యేయమని వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం సాయంత్రం కృష్ణాగార్డెన్స్ ఫెడరల్ బ్యాంక్, జూపిటర్ హండా షోరూం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు నాయకులు బత్తిన నవీన్‌కుమార్, శంకరరావు, వేణు, సత్యనారాయణ, కల్యాణ్, గాయత్రిదేవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


కర ప త్రాలు పంపిణీ చేస్తున్న విష్ణుకుమార్‌రాజు


గదను బహుకరిస్తున్న బొడ్డేటి మోహన్

వైసీపీని ఇంటికి పంపించండి

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

» 43వ వార్డులో విస్తృత ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 30: అధికార వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాని ఉత్తర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు ప్రజలకు పిలుపునిచ్చారు. 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వెంకటేశ్వరకాలనీలో విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే, ఆయనకు బొడ్డేటి మోహన్ గదను బహూకరించారు. అనంతరం విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నా రు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. గతంలో ఏ ప్రభుత్వ పాలనలోలేని విధంగా చెత్త పన్నును వైసీపీ ప్రభుత్వం మాత్రమే విధించిందని చెప్పారు. ఈ స్థితిలో అరాచక పాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు సమష్టిగా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీసీ పాలనలో నగరంలో నగరంలో అనేక ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారన్నారు. అరాచకాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. భూ కబ్జాలతో సామాన్యుల ఆస్తులకు రక్షణలేకుండా పోతోందన్నారు. గంజాయి మాఫియా అసాంఘిక కార్య కలాపాలు పెరిగాయన్నారు. ఈస్థితలో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే జనాలు మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అలాగే, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో ఎన్నికల కో ఆర్డినేటర్ మహ్మద్ నజీర్, నాయకులు దేవిశెట్టి వెంకట్, అమ్మాజీ, రాజగిరి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంచమాంబ జాతర

మర్రిపాలెం, ఏప్రిల్ 30: మర్రిపాలెంలోని కుంచమాంబ మారు వారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిరంజీవి, అమర్‌రెడ్డి, అంబటి శైలేష్, షేక్‌బాబ్జీ, అలజంగి కృష్ణ, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గంలో రూ.435 కోట్లతో అభివృద్ధి పనులు

» వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 30 : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఉత్తర నియోజకవర్గంలో రూ.435 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఉత్తరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు తెలిపారు. గ్రేటర్ 46వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో కస్తూరినగర్ -1, 2, తాటిచెట్లపాలెం జంక్షన్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. అనంతరం మాట్లాడుతూ రూ.1500 కోట్ల విలువైన రహేజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ ఈ ప్రాంతంలో తీసుకువచ్చినట్టు వివరించారు. దీని ద్వారా 15వేల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయన్నారు. ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, సేనాపతి అప్పారావు, నాయకులు పాల్గొన్నారు. కైలాసపురం డీఎల్బీ మైదానంలో కేకే రాజు మంగళవారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు, బాక్సింగ్ కోచ్‌లు, వాకర్స్‌తో ముచ్చటించారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నాయకులు జీవీ రవిరాజు తదితరులు పాల్గొన్నారు. ఏక్యూజే అధినేత, వైసీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూక్ జన్మదినం సందర్భంగా ఆయనను కేకే రాజు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ బర్కత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.


ఓటర్లకు నమస్కరిస్తున్న కేకే రాజు

సీతమ్మధార: స్థానిక రైతుబజారు సమీపంలోని ఆక్సిజన్ టవర్స్‌లో కేకే రాజు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి వైసీపీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వవేసి వైసీపీని గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఇన్సంట్ చర్చిని సందర్శించారు. ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్స్ వర్గీజ్ చెప్రేత్, ప్రేమ్, ఫాతిమా రాణి, నిఖిలేష్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగుల క్రికెట్ చాంప్ సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్

విశాఖపట్నం, ఏప్రిల్ 30: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఆంధ్ర క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ డిసెబుల్డ్ అసోసియేషన్ నిర్వహించిన ఇంటర్ జోనల్ దివ్యాంగుల క్రికెట్ టోర్నీలో సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. సౌత్‌జోన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్స్‌లో సెంట్రల్ జోన్ బ్లాస్టర్స్ ఐదు వికెట్ల తేడాతో సౌత్‌జోన్ రాయల్స్‌పై విజయం సాధించింది. ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాధరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. వీల్‌చైర్ కేటగిరి మెంబరు ఎస్.సుబ్బారావు, దివ్యాంగుల క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, ప్రో కబడ్డీ తెలుగు టైటాన్స్ సీఈవో త్రినాధరెడ్డి పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీ అందిస్తున్న ఏసీఏ కార్యదర్శి

ఈవీఎంల పనితీరుపై అవగాహన

సీతమ్మధార, ఏప్రిల్ 30: సీతమ్మధారలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంలు సిద్ధం చేయడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.అఖిల, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ శ్రీరామమూర్తి ఈవీఎం రాండమేషన్, ఈవీఎం పనితీరుపై పలు సూచనలు చేసి శిక్షణ ఇచ్చారు. బ్యాలెటింగ్ యూనిట్, కంట్రోల్ యూనిట్ , అదే విధంగా ఓటు ఎవరికి వేశామని, ఏ గుర్తుకు వేసారో తెలయచేయడానికి వీవీ ప్యాడ్‌లు, పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఎంఎస్ పాల్గొన్నారు.

మహారాణిపేట, ఏప్రిల్ 30: దక్షిణ నియోజకవర్గంలో ఈవీఎంల ర్యాం డమైజేషన్ పూర్తయినట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. మంగళవారం చిన్నగదిలిలోని ఈవీఎం గోదాముల వద్ద వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో సప్లమెంటరీ రాండమైజేషన్ కార్యక్రమం జరిగింది. ఏ ప్రిల్ 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ జరిగిన అనంతరం దక్షిణ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమని ఎన్నికల అ ధికారులు అంచ నావేశారు. ఈ నేపథ్యంలో 20 శాతం రిజర్వుతో పాటు 284 బ్యాలెట్ యూ నిట్లు అవసరమని గుర్తించారు. అందుకు అవసరమైన ఈవీఎంలను పొందేందుకు సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమం లో నోడల్ అధికారి టి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న రిటర్నింగర్ అధికారి అఖిల

బిల్డర్ల ఇష్టారాజ్యం!

» ఎన్నికల విధుల్లో అధికారులు » ఇదే అదనుగా ఇష్టారీతిగా బహుళ అంతస్తుల నిర్మాణాలు » రహదారులపై మెటీరియల్‌తో రాకపోకలకు అవస్థ

మురళీనగర్, ఏప్రిల్ 30; సార్వత్రిక ఎన్నికల హడావిడిలో ప్రభుత్వ ఉద్యోగుల నిమగ్నం కావడం బిల్డర్లకు వరంగా మారుతోంది. ఇదే అవకాశంగా ఉత్తర నియోజకవర్గంలో అదనపు బహుళఅంతస్థుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా సాగిస్తున్నారు. పని ప్రదేశాల్లో కనీస నిబంధనలు పాటించడంలేదు. మేయరు వార్డుల వారీగా గతంలో విధులు నిర్వర్తించిన చైన్‌మెన్ సిబ్బందిని రద్దు చేశారు. ప్రస్తుతం ఉన్న నలుగురైదుగురు చైన్‌మెన్‌లను ఆఫీసు విధుల్లో పరిమితికావడంతో క్షేత్రస్థాయిలో అవినీతిపెచ్చురిల్లుతోంది. సచివాలయాల వారీగా వార్డుల్లో బిల్డర్ల ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు ఊతమిస్తోంది. గ్రేటరు 50వ వార్డులో ఓ బిల్డరు ఏకంగా సైట్‌సెట్ బ్యాక్ నిబంధనలు గానీ, అదనపు అంతస్తులు వేసేటపుడు జీవీఎంసీ దాఖలు చేయాల్సిన టీడీఆర్ పత్రాలు, చలానా తదితర నిబంధనలు పాటించకుండా సచివాలయ భవనం పక్కనే పనులు చేసుకుపోతున్నారు. ఈ సైట్ వద్ద మెటీరియల్ డంపింగ్‌తో ఉడాకాలనీలో రోడ్డుపై ఇసుక, రాళ్ల పిక్క వచ్చి చిందరవందరగా ఉంది. దీంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు సచివాలయ సిబ్బందికి ఫిర్యాదుచేస్తున్నా కనీస చర్యలు లేవు. మురళీనగర్, ఎన్‌జీజీఓస్ కాలనీల్లోనూ 22ఏ జీవోలో ఉన్న సమస్యాత్మక స్థలాల్లోనూ మరికొందరు బిల్డర్లు జీవీఎంసీకి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతు, అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. అయినా, జోన్ -5 జీవీఎంసీ అధికారులు, క్షేత్రస్థాయి సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ కరువవుతోంది. స్మార్ట్ సిటీ పేరిట నిబంధనలు, మాస్టర్ ప్లాన్ లెక్కలు రూపొందించడమే గానీ, క్షేత్రస్థాయిలో కనీస తనిఖీలు లేక ఇరుకు రోడ్లలోనూ బహుళ అంతస్థులతో బిల్డర్లువ్యాపారాలు నడిపించేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.


ఉడాకాలనీలో ఓ బిల్డింగ్ ఎదుట రోడ్డుపై ఇసుక, రాయి


కాలువ గట్లు దాటించి రోడ్డుపై బిల్డింగ్ చుట్టూ నిర్మించిన డివైడరు

పీజీపై వైసీపీ పేచీ!

... 7వ పేజీ తరువాయి

దీవెన వర్తించకపోవడంతో కాలేజీల్లో అడ్మిషన్లు తగ్గాయి. కొన్ని కోర్సుల్లో కనీసం పది శాతం కూడా అడ్మిషన్లు లేవని యాజమాన్యాలు చెబుతున్నాయి. కోర్సుల నిర్వహణతో ఉపయోగం లేకపో వడంతో అనేక కాలేజీలు పలు కోర్సులకు స్వస్తి పలికాయి. రెండేళ్లలో సుమారు 15 కాలేజీలు మూడు నుంచి ఐదు కోర్సులను తగ్గించుకున్నాయంటే అడ్మిషన్లు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. 2023-24 విద్యా సంవత్సరంలోనే సుమారు పది కాలేజీలు 14 కోర్సుల్లో అడ్మిషన్లకు దూరంగా ఉన్నాయి. ప్రైవేటు కాలేజీల్లో పీజీ పూర్తిచేయాలంటే ఏడాదికి కనీసం రూ.30 వేలు ఫీజు, మరో రూ.20 వేల వరకు పుస్తకాలు, ఇతర ఖర్చులు ఉంటాయి. ఇది నిరుపేద విద్యార్థులకు మోయలేని ఆర్థిక భారం. దీంతో వారంతా ప్రత్యామ్నాయ కోర్సులు, వృత్తుల్లో చేరిపోయి.. ఉన్నత చదువు చదవాలన్న కలను చంపుకుంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పీజీ చదవాలన్న కల కలగానే మిగిలిపోయిందని పలువురు పేర్కొంటున్నారు. కాగా ప్రస్తుతం పీజీ కోర్సుల్లో చేరుతున్న వారిలో దాదాపు 90 శాతం మంది అప్పులు చేసి మరీ చదువుకు కొనసాగిస్తున్నారు. తమ కలను చంపుకోలేక..కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెట్టి చదువుతున్నామని, గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా...ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కొనసాగించాయని, కానీ వైసీపీ పనికిమాలిన నిర్ణయం తీసుకుందని విమర్శిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్‌కి గాజుగ్లాసు గుర్తు

సీతమ్మధార, ఏప్రిల్ 30: ఉత్తర, తూర్పు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఇం డిపెండెంట్‌గా నామినేషన్ వేసిన వడ్డి శిరీషకు ఈరెండుచోట్లా అధికారులు గాజుగ్లాస్ గుర్తును కేటాయించారు. ఉత్తరంలో ఇండిపెండెంట్లకు నిర్వహించిన డ్రాలో శిరీషకు గాజు గ్లాస్ గుర్తు రాగా, తూ ర్పులో నియామకంలో భాగంగానే ఇదే గుర్తు వచ్చింది. సీతమ్మధారలోని రిటర్నింగ్ కార్యాలయానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తనకు గాజు గ్లాస్ గుర్తు రావడం చాలా ఆనందంగా ఉందని, కూటమినుంచి తన సీటు రాకపోయినా గాజు గ్లాస్ రావడం శుభసూచికంగా భావిస్తున్నానన్నారు. జనసేన పార్టీ అంటే తనకు అభిమానమే అని ఆమె పేర్కొన్నారు.ఈ పత్రాలను ఆమె చూపించారు.

నేడు పాయకరావుపేటలో సీఎం జగన్ పర్యటన

అనకాపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం జిల్లాకు రానున్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఉదయం 11కు జరిగే ఎన్నికల ప్రచార సభకు హాజరై మధ్యాహ్నం 12కు అక్కడ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు పాయకరావుపేట చేరుకుంటారు. 2గంటలకు అక్కడి సూర్యామహల్ జంక్షన్‌లో జరిగే సభలో ప్రసంగిస్తారు. అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు వెళతారు.

జనరంజకం

... 7వ పేజీ తరువాయి

పూర్తిచేసిన వారికి డీఎస్‌సీ పరీక్షలు నిర్వహించడం లేదు. టీడీపీ హయాంలో ఇచ్చిన నిరుద్యోగ భృతిని నిలిపివేశారు. వీరందరికీ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టో ఊరట కలిగించింది. రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.అప్పటివరకూ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్‌సీ నిర్వహిస్తామన్నారు.ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి, దానికి అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు.వీటివల్ల ఎన్నో లక్షల కుటుంబాలకుమేలు జరుగుతుంది.

చెత్త పన్ను రద్దు..ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు

దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్మోహన్‌రెడ్డి చెత్తపై పన్ను వేశారు. కూటమి అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తామని చంద్రబాబునాయుడు వెల్లడించారు. అదేవిధంగా ల్యాండ్ టైట్లింగ్ చట్టం తీసుకువచ్చింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఇంటింటికీ పథకం

ప్రతి ఇంటికీ అన్నిరకాల పథకాలు అందేలా చంద్రబాబు మేనిఫెస్టో రూపొందించారు. రక్షిత నీటి కోసం ప్రతి ఇంటికి కుళాయి వేయిస్తామని చంద్రబాబు ప్రకటించారు. గ్యాస్ సిలెండర్ల ధరలు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలు జిల్లా పరిధిలో ఎక్కడికి బస్సులో వెళ్లినా టికెట్ తీసుకోవలసిన అవసరం లేదని, ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్నారు. ఇంటి పైకప్పుపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా బిల్లుల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారు.

మహిళకు వందనం

ప్రతి మహిళకు 19 నుంచి 59 ఏళ్ల వారికి నెలకు రూ.1,500 ఇస్తామన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏడాదికి రూ.18,500 మాత్రమే ఇస్తోంది. అది కూడా 45 ఏళ్లు దాటిన వారికి 'చేయూత' పేరుతో ఇస్తోంది. చంద్రబాబునాయుడు అలా కాకుండా 19 ఏళ్ల నుంచి ఈ పథకం వర్తింపజేయనున్నారు. నెల నెలా డబ్బులు అందుతాయి. ఇంకా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద రూ.1,500 అందిస్తామని ప్రకటించారు. వృద్ధాప్య పెన్షన్ రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం కింద ఏడాదికి ఒక్కో బిడ్డకు రూ.15 వేలు ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి అందించనున్నట్టు తెలిపారు. వలంటీర్లకు గౌరవ వేతనం రూ.10 వేలు, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని, బీసీల కోసం రక్షణ చట్టాన్ని తేనున్నట్టు ప్రకటించారు. అందరికీ గూడు నినాదంతో పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం అందించడమే కాకుండా నాణ్యమైన ఇల్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు.ప్రతి ఇంటికీ ఉచిత మంచినీటి కొళాయిల ఏర్పాటు, చేనేతకు 200 యూనిట్లు, మర మగ్గాలుంటే 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నట్టు తెలిపారు.తాముఅధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టం చేశారు.

మత్స్యకారులకు రూ.20 వేలు

ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులకు ఏడాకి రూ.10 వేలు మాత్రమే లబ్ధి అందిస్తోంది. చేపల వేట నిషేధ సమయంలో 45 రోజులకు భృతి కింద ఈ మొత్తం ఇస్తోంది. చంద్రబాబునాయుడు దీనిని రెట్టింపు చేసి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో మత్స్యకారులందరికీ దీని వల్ల మేలు జరుగుతుంది.

లోక్‌సభకు మూడు యూనిట్లు

... 7వ పేజీ తరువాయి

రప్పిస్తున్నామన్నారు. బరిలో 33 మంది ఉండడంతో పోలింగ్ రోజున ఏర్పాటుచేసే మూడు బ్యాలెట్ యంత్రాల్లో అభ్యర్థులను పరిశీలించి ఓటు వేయాల్సి ఉన్నందున కొంత ఆలస్యమవుతుందని పేర్కొన్నారు. 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసేందుకు అవకాశం ఉందన్నారు. ఈ రెండు కేటగిరీల్లో సుమారు 25 వేల మంది ఉంటారని, కానీ 1,523 మంది మాత్రమే సమ్మతి తెలిపారన్నారు. వచ్చే నెల 7,8 తేదీల్లో ఇంటి నుంచి ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఒకవేళ ఆ రెండు రోజుల్లో ఏ కారణంతోనైనా ఓటర్లు అందుబాటులో లేకపోతే తొమ్మిదో తేదీన మరోసారి అవకాశం కల్పిస్తామన్నారు. ఏడుగురు సభ్యులతో కూడిన బృందం ప్రతి ఇంటికీ బ్యాలెట్ యంత్రం, వీవీ ప్యాటుతో వెళ్లి ఓటింగ్ నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరపున ఏజెంట్లు పాల్గొంటారని తెలిపారు. ఇంటి నుంచి ఓటింగ్‌కు ముందుగా సమాచారం అందిస్తామని చెప్పారు.

మే 5,6,7,8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే నెల 5,6,7 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసే ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. విశాఖ జిల్లాలో ఓటు హక్కు కలిగిన 11,220 మందికి, ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉండి విశాఖలో పనిచేస్తున్న 5,626 మందికి ఇప్పటికే పోస్టల్ ఓటింగ్ కోసం ఫారం-12(డి) అందజేశామన్నారు. పోలీస్, రవాణా, ఇతర అత్యవసర సేవల విభాగాల్లో పనిచేసే వారికి వచ్చే నెల 7,8 తేదీలలో ఏయూలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతుందన్నారు.

రూ.13.41 కోట్లు నగదు, వస్తువులు స్వాధీనం

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినప్ప నుంచి ఇప్పటివరకూ రూ.13.41 కోట్ల నగదు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. దీంట్లో రూ.3.54 కోట్ల నగదు, బంగారం, గృహోపకరణాలు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 171 కేసులు నమోదుచేయగా వాటిలో 170 కేసులు రిజిస్టర్ చేయగా ఒకటి ఇంకా దర్యాప్తులో ఉందన్నారు. సీ విజిల్‌లో 562 ఫిర్యాదులు రాగా వాటిలో 417 ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించామన్నారు. ఎన్ని కల నియమావళి ఉల్లంఘించిన 271 మందిలో ఎక్కువ మంది వలంటీర్లు ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలపై 54 కేసులు నమోదుచేయగా వాటిలో ఎక్కువగా వైసీపీపై 18, టీడీపీపై ఏడు, జనసేనపై నాలుగు ఉన్నాయన్నారు. సింగిల్ విండో డెస్క్ ద్వారా 351 దరఖాస్తులు రాగా 276 దరఖాస్తు లను నిర్ణీత సమయంలో అనుమతించగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

ఆరు వేల మంది పోలీసులతో బందోబస్తు - జాయింట్ సీపీ ఫకీరప్ప

జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఆరు వేల మంది పోలీసులను వినియోగించనున్నట్టు జాయింట్ సీపీ ఫకీరప్ప తెలిపారు. నగర పోలీసులతో పాటు రాష్ట్ర సర్వీసులలో ఉన్న వివిధ విభాగాలకు చెందినవారు, ఎనిమిది కంపెనీల పారా మిలటరీ దళాలు, రిటైర్డు పోలీసులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు క్రమబద్ధీకరణ, ఇతర అవసరాలకు ఎన్‌సీసీ, జాతీయ సేవాదళం సేవలు వినియోగించుకుంటామని చెప్పారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత

ఆరిలోవ, ఏప్రిల్ 30 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని బాల వికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు అన్నారు. జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో చినగదిలి ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా తరువాత బాల కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ వ్యవస్థ నిర్మూలనకు అంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బాలలు కేవలం చదువుకు మాత్రమే పరిమితం కావాలని, పనులకు వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అనంతరం సంస్థ తరపున బాలలకు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్, గృహ అధికారిణి సునీత, రమణమ్మ, సరస్వతి, మున్నీషా కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

మూడు చలివేంద్రాలు ఏర్పాటు

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 30 : చిప్పాడ సమీపంలోని సిటీనగర్, నగరపాలెం పంచాయతీలో అవంతి కూడలి, గుడివాడ పంచాయతీలోని మద్దిపేటలో దివీస్ యాజమాన్యం మంగళవారం చలివేంద్రాలు ఏర్పాటు చేసింది. ఆ కంపెనీ సంక్షేమ అధికారి విజయభాస్కరరావు వీటిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ముగిసే వరకూ ఆయా కేంద్రాల వద్ద ప్రతిరోజూ మజ్జిగ, తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో దివీస్ సామాజిక సేవా విభాగం అధికారులు సురేష్‌కుమార్, శ్రీనివాసరావు, శేఖర్‌బాబు, నరసింహ, పైడినాయుడు పాల్గొన్నారు.

డీబీటీ ద్వారా పింఛన్లు పంపిణీ

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 30 : మండలంలోని సామాజిక పింఛన్‌దారులకు మే, జూన్ నెలలకు సంబంధించి డైరెక్టు బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పింఛన్లు చెల్లిస్తామని ఎంపీడీఓ జానకి తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పింఛన్ల కోసం లబ్ధిదారులు సచివాలయాలకు రానవసరం లేదని, పింఛన్ మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, వీల్‌చైర్‌కు పరిమితమైన వారికి సచివాలయం సంక్షేమ కార్యదర్శి ఇళ్లకు వెళ్లి పింఛన్ అందిస్తారని చెప్పారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



పీఎంపాలెంలో ప్రచారం చేస్తున్న ఎం. భరద్వాజ్

విశాలాక్షినగర్, ఏప్రిల్ 30 : కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తూర్పు అసెంబ్లీ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుకు మద్దతుగా 9వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి కాటూరి వీర్రాజు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రామాలయం కొండవాలు ప్రాంతంలో ప్రచారం చేశారు. కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న పలు అంశాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేజెళ్ల సుబ్బరాజు, వెంపాడ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వారు ఏడోవార్డులోని ఆదిత్యనగర్, ఏఎస్ఆర్ నగర్‌లో గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిళ్లా నరసింగరావు, పిళ్లా వెంకటరావు, కానూరి అచ్చుతరావు, నాగోతి శివాజీ, నాగోతి సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : కూటమి మేనిఫెస్టోతో వైసీపీకి చెమటలు పడుతున్నాయని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సోదరుడు భరద్వాజ్ అన్నారు. మంగళవారం ఆయన పీఎంపాలెం కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరె గురునాథ్, దాసరి శ్రీనివాస్, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బోడమిట్టపాలెంలో వృద్ధురాలిని ఆప్యాయంగా హత్తుకున్న గంటా శ్రీనివాసరావు



దాకమర్రిలో గంటా శ్రీనివాసరావుకు గజమాలతో స్వాగతం

జగన్ పాలనతో రాష్ట్రం సర్వ నాశనం

- కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
- భీమిలిలో విస్తృతంగా ప్రచారం

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 30 : ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్ర సర్వ నాశనమైందని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. దాకమర్రి, బోడమిట్టపాలెం, తాటితూరు,నగరపాలెం గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ మద్య నిషేధం అమలు చేయకుండా కల్తీ మద్యాన్ని ఏరులై పారించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఆదాయం కోసం కల్తీ మద్యం అమ్మకాలు చేయడం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను మహిళలు నమ్మడం వల్లే 151 అసెంబ్లీ, 22 పార్లమెంటు స్థానాలు ఇచ్చారని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. జగన్ మాటలను మహిళలు నమ్మడం లేదని చెప్పారు.మద్య నిషేధం చేయకపోతే 2024 ఎన్నికల్లో ఓటు కూడా అడగనని చెప్పిన జగన్, ఇప్పుడు సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు కంటి తుడుపు చర్యగా డీఎస్సీ ప్రకటన చేశారని, ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా కాలయాపన చేశారని చెప్పారు. పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంటే రాష్ట్రంలో ఉన్న వారికి ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. కాగా ఆయా గ్రామాల్లో గంటాకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. దాకమర్రిలో గజమాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అప్పలనరసింహరాజు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంటుభుక్త రామానాయుడు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



98వ వార్డులో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న గంటా శారదా

98వ వార్డులో గంటా శారదా ప్రచారం

సింహాచలం : నియోజకవర్గంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సతీమణి శారదా హామీ ఇచ్చారు. మంగళవారం ఆమె 98వ వార్డులో టీడీపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ నరసింహం అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ విడుదల చేసిన మేనిఫెస్టో పూర్తిగా మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను,అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావును సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా సమావేశానికి ముందు వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, జనసేన అధ్యక్షుడు మజ్జి సూరిబాబు సారధ్యంలో పెద్ద సంఖ్యలో కూటమి కార్యకర్తలు ర్యాలీగా గంటా శారదకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు కురుముల లీలావతి, మాలతీ, ఆశా, నురుపమ పాల్గొన్నారు.

కాగా అడివివరం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు, 98వ వార్డు బీజేపీ పూర్వ అధ్యక్షుడు బంటుబిల్లి మహేశ్వర రావు టీడీపీలో చేరారు. గంటా శ్రీనివాసరావు సతీమణి శారదా ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బంటుబల్లి మాట్లాడుతూ పార్టీ మారినందుకు వైసీపీ నుంచి వేధింపులు వచ్చే అవకాశం ఉందని, ఆ సమయంలో టీడీపీ అండగా నిలవాలని అభ్యర్థించారు.

భీమిలిలో రవితేజ ..

భీమునిపట్నం / పద్మనాభం : పట్టణంలోని శివాలయం వీధి, గుప్తావీధి, నూకాలమ్మ గుడివీధి, బోయవీధి, మెయిన్ రోడ్‌లో గంటా తనయుడు రవితేజ ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించి, వాటి ప్రయోజనాలను వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును, ఎంపీగా శ్రీభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ, 3వ వార్డు జనసేన అధ్యక్షుడు అక్కరమాని దివాకర్, బీజేపీ భీమిలి డివిజన్ అధ్యక్షుడు కంటుభుక్త సునీత, నాయకులు పెంటపల్లి యోగేశ్వరరావు, కంచర్ల కామేష్, వాడమొదలి సత్యారావు, గొలగాని నరేంద్రకుమార్, జి. పోలిరాజు, గరికిన కింగ్, కాసరపు నాగరాజు, పుక్కళ్ల లక్ష్మీకుమారి, ఎల్లయ్యమ్మ పాల్గొన్నారు.

గంటా ప్రచారం విజయవంతం చేయండి

భీమునిపట్నం, ఏప్రిల్ 30 : జీవీఎంసీ 3వ వార్డులో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు గురువారం ఎన్నికల ప్రచారం జరగనున్నట్టు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తెలిపారు. మంగళవారం ఆయన బీచ్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో కూటమి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంటా ముందుగా నూకాలమ్మను దర్శించుకుని అక్కడి నుంచి మెయిన్‌రోడ్డు, బోయవీధి, ఎగువపేట, నేరేళ్లవలస, గొల్లవీధి, చిన్నబజారు, తోటవీధి, రెల్లివీధి మీదుగా గొల్లలపాలెం వరకూ ప్రచారం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, కె. సునీత, జనసేన నాయకుడు అక్కరమాని దివాకర్, టీడీపీ నాయకులు చురకల రమణ, మారోజు సత్యవరప్రసాద్, గొలగాని నరేంద్రకుమార్, యోగేశ్వరరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఏయూలో ఘనంగా శ్రీశ్రీ జయంతి

వెంకోజీపాలెం, ఏప్రిల్ 30 : ఏయూలోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పలువురు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని చైతన్యపరిచిన మహాకవి శ్రీశ్రీ అన్నారు. ఆయన కవిత్వానికి భావోద్వేగంతో కూడి మట్టి మనుషుల జీవనాన్ని దర్శింపజేయగల శక్తి ఉందన్నారు. మంత్రతంత్రాలలో సమాజం నడవదని శ్రమైక జీవన సౌందర్యంతోనే సాధ్యమౌతుందని తన కవితలతో నిరూపించిన దార్శనికుడన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శంగా ఇంజనీరింగ్ కళాశాల

వెంకోజీపాలెం, ఏప్రిల్ 30 : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతులతో సమావేశమయ్యారు. ముందుగా ఇంజనీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి హోదా పునరుద్ధరణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో నిర్వహించాల్సిన పలు లక్ష్యాలపై దిశా నిర్దేశం చేశారు. అటానమస్ హోదా పునరుద్ధరణ నేపథ్యంలో నూతన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విభాగం, ప్రతి ఆచార్యుడు కొన్ని లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈసమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శశిభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఇవ్వాలి : ఆర్‌ఓ

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 30 : పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను గురువారం ఉదయం 9.30 గంటలకు సూర్యాబాగ్‌లోని జీవీఎంసీ కార్యాలయంలో సమర్పించాలని తూర్పు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయూర అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వాటిని పరిశీలిస్తారని చెప్పారు. నామినేషన్ వేసిన తేదీ నుంచి గత నెల 30 వరకూ చేసిన ఖర్చుల వివరాలతో సమావేశానికి అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరుకావాలని తెలిపారు. 5, 11 తేదీల్లో తదుపరి సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

వైసీపీ మేనిఫెస్టోతో పేదలకు మేలు

భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం/తగరపువలస, ఏప్రిల్ 30 : అమలుకు సాధ్యమయ్యే పథకాలతో రూపొందించిన వైసీపీ మేనిఫెస్టో పట్ల యువత ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాళ్లవలస పంచాయతీ యాతపేటకు చెందిన పలువురు జనసేన కార్యకర్తలు వైసీపీలో చేరారు. వారికి శ్రీనివాసరావు కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టో ద్వారా ప్రభుత్వం ఏమి చేయగలదో అదే చెప్పారని, తాము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా వాటిని అమలు చేస్తామన్నారు. అమలుకు సాధ్యం కాని, రంగురంగుల మేనిఫెస్టోలు తయారు చేయడం, ప్రజలను నమ్మించి మోసం చేయడం జగన్ నైజం కాదని చెప్పారు.ఏమి చేస్తారో, అదే చెప్తారన్నారు. వైసీపీ మండల యూత్ ప్రెసిడెంట్ చిల్ల హరి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, నాయకులు బోని సన్నిబాబు, పాసి అప్పలనరసయ్య, అక్కరమాని అప్పలనాయుడు, గొలగాని సన్యాసిరావు, చిల్ల రాంబాబు, ఎరుసు గోవింద, రమణ పాల్గొన్నారు.

అవంతికే మా మద్దతు

భీమిలి వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు అఖిల భారత తెలుకల కులస్థులు తమ మద్దతు ప్రకటించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చిన వారు ముత్తంశెట్టితో మాట్లాడారు. అవినీతికి ఆమడ దూరంగా ఉంటూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు విజయానికి తామంతా సహకరిస్తామని తెలిపారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి అంశాన్ని అమలు చేశారని, ఈసారి కూడా అమలుకు సాధ్యమయ్యే హామీలే ఇచ్చారని చెప్పారు. అనంతరం భీమిలి తెలుకల కులస్థుల సంఘం అధ్యక్షుడు అంబటి శంకరావు ఆధ్వర్యంలో ఆయా కుటుంబాలన్నీ వైసీపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కడమంటి సూర్యనారాయణ, అంబటి శ్రీను, కడమంటి అప్పన్న, పోలిపల్లి వెంకటరావు, పాల్గొన్నారు. అలాగే రెండో వార్డు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో తగరపువలస తాతా థియేటర్ యజమాని గోపి, దివీస్ ఉద్యోగులు వైసీపీలో చేరారు. వారికి పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, వెంకటరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చిల్లపేటలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, హరికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



వైసీపీలో చేరిన తెలుకల కులస్థులతో అవంతి శ్రీనివాసరావు



వైసీపీలో చేరిన యాతపేట యువకులతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 23, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 30, క్యాబేజ్ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 144, బరబటి 30, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 28, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 48, కీరదోస 28, కాప్సికమ్ 52, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	120
ఫారం ధర	140
విత్ స్కిన్	250
స్కిన్‌లెస్	260

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

రజకుల సమస్యలు పరిష్కరిస్తాం



చినవాల్తేరు : ప్రచారంలో శ్రీధర్, వెలగపూడి



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న వెలగపూడి, తదితరులు



ఆదర్శనగర్‌లో సుజనకు హారతి పడుతున్న మహిళ

తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 30 : రజకుల సమస్యల పరిష్కారంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని కూటమి తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. మంగళవారం ఆయన ఎంవీపీ కాలనీలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ఎన్నికల కార్యాలయంలో రజకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక రజకులకు తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దోబీఖానాలకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. గతంలో ఆదరణ పథకం ద్వారా కుల వృత్తి చేసుకునే వారికి ఎలాంటి సహాయం చేసింది గుర్తు చేశారు. తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన స్టార్ క్యాంపెయినర్, సినీ నటుడు పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే అన్ని వర్గాలకూ సంక్షేమం

పెదవాల్తేరు : చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని కూటమి అభ్యర్థి వెలగపూడి అన్నారు. చినవాల్తేరులో ఆయన శ్రీభరత్ సోదరుడు శ్రీధర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

ఆరిలోవ : వెలగపూడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి సుజన కోరారు. ప్రచారంలో భాగంగా కూటమి నాయకులతో కలిసి ఆమె పదో వార్డు పాత డెయిరీ ఫారం సమీపంలో ఉన్న ఆదర్శనగర్‌లో పర్యటించారు.

ఘనంగా పోలమాంబ మారు వారం

పెదవాల్తేరు, ఏప్రిల్ 30 : కరక చెట్టు పోలమాంబ అమ్మవారి మారు వారం పండుగ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సింహాచలం, ఏప్రిల్ 30 : జీవీఎంసీ 98వ వార్డులోని పాతగోశాల కూడలి నుంచి పాత అడివివరం వరకు జరుగుతున్న బీఆర్‌టీఎస్ రోడ్డు పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పిడి దృష్ట్యా గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఆ రోజు పుష్కరిణి, విజినిగిరిపాలెం, కాపువీధి ప్రాంతాలకు సరఫరా ఉండదని వినియోగదారులు గమనించాలని కోరారు.



వైసీపీలో చేరిన వారితో ఎంవీపీ సత్యనారాయణ

ఒక్క అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా

తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ

ఆరిలోవ, ఏప్రిల్ 30 : తూర్పు నియోజకవర్గం ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇస్తే..అభివృద్ధి చేసి చూపిస్తానని వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఆయన 12వ వార్డు చినగదిలి, పెదగదిలి, టీబీపీ పాయింట్, క్రాంతినగర్, విద్యానగర్, నెహ్రూనగర్, జ్యోతి నగర్, బీసీ కాలనీ,న్యూశాంతినగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా.. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలన్నా.. జగన్ పాలనతోనే సాధ్యమని చెప్పారు. కార్పొరేటర్ అక్కరమాణి రోహిణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జి. శ్రీనివాసరావు, నారాయణరావు, సత్తి మందారెడ్డి, పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీ/పెదవాల్తేరు, ఏప్రిల్ 30 : వైసీపీ పాలనతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ అభ్యర్థి సత్యనారాయణ అన్నారు. ఎంవీపీ కాలనీ, గొల్లవీధిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చందర్, వైసీపీ నగర అధ్యక్షుడు గురువులు,రాష్ట్ర కార్యదర్శి పి.వి.నారాయణ, నాయకులు ముమ్వల సురేష్, వానుపల్లి ఎల్లాజీ పాల్గొన్నారు. కాగా 19వ వార్డు ఇన్‌చార్జి సురాడ దాస్ సమక్షంలో ఎంపీ కార్యాలయంలో పలువురు వైసీపీలో చేశారు. వారికి ఎంవీవీ సత్యనారాయణ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వాంచారు.



12వ వార్డులో పర్యటిస్తున్న సత్యనారాయణ

'దళితులకు వైసీపీ తీవ్ర అన్యాయం'

భీమునిపట్నం, ఏప్రిల్ 30 : వైసీపీ ప్రభుత్వం దళితులకు అన్ని విషయాల్లోనూ తీవ్ర అన్యాయం చేసిందని భీమిలి అసెంబ్లీ బీఎస్పీ అభ్యర్థి భాగం గోపాలరావు ఆరోపించారు. మంగళవారం ఆయన అంబేడ్కర్‌పేటలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితుల సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిందన్నారు. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లుగా విడదీసి, పదవులు ఇచ్చారు తప్ప ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. గతంలో దళిత నిరుద్యోగ యువత ఆటోలు, వ్యాన్‌లు కొనుగోలు చేసుకోవడానికి రాయితీ రుణాలందించేవారని, ఇపుడు అవన్నీ లేవన్నారు. ముఖ్యంగా దళిత విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వుండేదని, ఇపుడు ఆ సౌకర్యం రద్దు చేయడంతో కేవలం డిగ్రీ వరకూ చదివి మానేస్తున్నారని చెప్పారు.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
10
ఉమ్మడి విశాఖపట్నం
బుధవారం 1 మే 2024

రాష్ట్రంలో మరో రెండు వారాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాన పార్టీలన్నీ ప్రచారం హోరెత్తిస్తున్నాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎన్నికలపైనే చర్చే. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పలువర్గాల ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని 'ఆంధ్రజ్యోతి' చేస్తోంది. అందులో భాగంగానే బీచ్‌రోడ్డులో మార్నింగ్ వాక్‌కు వచ్చిన పలువురిని పలకరించింది. గతంలో ఎన్నికలకు దూరంగా ఉన్న పలువురు సీనియర్ సిటిజన్స్... ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఓటేయాలన్న నిర్ణయాన్ని తీసుకోవడం గమనార్హం. విశాఖ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే పాలనా దక్షత కలిగిన నేతకు పట్టం కడతామని పలువురు చెప్పారు. గడిచిన ఐదేళ్లలో విశాఖ అభివృద్ధి చెందలేదని అనేకమంది అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐటీ రంగాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రాజేంద్రవిజయ్ అనే ఉద్యోగి వాపోయారు. గతంలో విశాఖ కేంద్రంగా పనిచేసిన పలు ప్రముఖ కంపెనీలు ఇక్కడి నుంచి వెళ్లిపోవడం ఐటీ రంగానికి దెబ్బగానే భావించాలన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి విశాఖలో మంచి అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కొందరు అన్నారు. రానున్న రోజుల్లో విశాఖ నగరం మరింత పెరుగుతుందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు కనిపించడం లేదని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి శివరామకృష్ణ పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనతోపాటు అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులు, ఉద్యోగ కల్పనకు అవకాశం ఉన్న సంస్థలు, పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిసారించాలని ఆయన కోరారు.

● ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

వేదిక



ఎదుగూ... బొదుగూ లేని విశాఖ

నగరం అభివృద్ధి చెందలేదని పలువురి అసంతృప్తి

- ఐటీ రంగంపై పూర్తిగా నిర్లక్ష్యం
- నగరాభివృద్ధికి ప్రణాళికలు అవసరం
- మౌలిక సదుపాయాల కల్పనపై పాలకులు దృష్టిసారించాలి

వాకర్స్ మనోగతం

- యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేలా పరిశ్రమలు తీసుకురావాలి
- విశాఖ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే పాలనా దక్షత కలిగిన నేతకు పట్టం కడతాం
- సంక్షేమం ఒక్కటే సరిపోదు, అభివృద్ధి కావాలి
- పరిపాలనా దక్షత కలిగిన నేతలకే ఓటు వేస్తాం

సాఫ్ట్‌వేర్ రంగం పూర్తిగా దెబ్బతింది



విశాఖను సాఫ్ట్‌వేర్ హబ్‌గా మార్చేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. అయితే పాలకులు సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఆ రంగానికి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. విశాఖ కేంద్రంగా పనిచేసిన కొన్ని కంపెనీలు రెండేళ్ల కిందట పూర్తిగా ఇక్కడ నుంచి వెళ్లిపోయాయి. కొత్త కంపెనీలు రాలేదు. ఐటీ రంగం పూర్తిగా కుదేలైపోయింది. రాష్ట్రంలో కీలక నగరమైన విశాఖను ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేయాలి. అటువంటి వారికి ఉద్యోగుల సంపూర్ణ మద్దతు ఉంటుంది. పాలకులు ఆ దిశగా ఆలోచన చేస్తే బాగుండేది. కానీ, ఐదేళ్లలో ఈ రంగం పట్ల పూర్తి నిర్లక్ష్యం కనిపించింది. ఉద్యోగ కల్పనలో ముందుచూపు ఉన్న నేతకు వచ్చే ఎన్నికల్లో అండగా ఉండాలి. అప్పుడే రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంది.

- కె.రమేష్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, ఎంవీపీ కాలనీ

ప్రాథమిక అవసరాలపై దృష్టి సారించాలి



ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజల జీవితాల్లో మార్పులు మాత్రం రావడం లేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చాలి. ప్రతి ఒక్కరికీ ఉండడానికి సొంత ఇల్లు, మంచి నీటి సదుపాయం, ఇతర మౌలిక వసతులను కల్పించాలి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. చేసేందుకు ప్రతి ఒక్కరికీ పని ఉండేలా చూడాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయి. సాధారణ, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకుని మంచి నిర్ణయాలు తీసుకోవాలి. అటువంటి మంచి నిర్ణయాలు తీసుకునే పార్టీకి అండగా ఉంటాం.

- పి.రామారావు, రిటైర్డ్ ఉద్యోగి, ఎంవీపీ కాలనీ

అప్పులు చేసి పంచుతామనే విధానం సరికాదు



అప్పులు చేసి ప్రజలకు మంచి చేస్తామనే విధానం సరికాదు. ఒక కుటుంబంలో ఆరుగురు ఉన్నప్పుడు వారి పోషణ భారం కుటుంబ పెద్దపై పడుతుంది. కుటుంబ పెద్ద పనిచేసి సంపాదించి తెచ్చే మొత్తం సరిపోనప్పుడు అప్పులు చేస్తాడు. పని చేయకుండా అప్పు చేసే కుటుంబాన్ని పోషించాలని చూస్తే...ఆ భారం భవిష్యత్తులో కుటుంబ సభ్యులపై పడుతుంది. ఇప్పుడు పాలకులు చేస్తున్న అప్పులు కూడా భవిష్యత్తులో రాష్ట్రంలోని ప్రజలపై పడతాయి. కాబట్టి...అప్పులు చేసి ప్రజలకు పప్పు కూడు పెట్టాలన్న ఆలోచన మంచిది కాదు. ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అనుగుణమైన మార్గాలను ప్రజలకు చూపించాలి. ఒక రూపాయి ఇస్తే...మరో పది రూపాయలు సంపాదించుకునే అవకాశాలను వారికి కల్పించాలి. అప్పుడే రాష్ట్ర ప్రజల ఆదాయం పెరుగుతుంది. తద్వారా రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంది. ఆ దిశగా ఆలోచించే వారికి ప్రజలు అండగా ఉంటారు.

- కె.సర్వేశ్వరరావు, వ్యాపారి, కొత్తవలస


ఓటు బ్యాంక్ రాజకీయాలు మంచిది కాదు



రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందేందుకు అనుగుణమైన ప్రణాళికలు ఉండాలి. అంతేకానీ, ఓటు బ్యాంకును సృష్టించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుని పథకాలు అమలు చేయడం మంచిది కాదు. రాష్ట్ర అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలి. అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలు రావడానికి అనుగుణమైన నూతన విధానాలు, ఐటీ పాలసీ...వంటి అంశాలపై దృష్టి సారించాలి. అప్పుడే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుంది. తాత్కాలికమైన ప్రలోభాలకు ప్రజలు లొంగకుండా... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రజలు కూడా నోటుకో, మద్యానికో ఓటును అమ్ముకోకుండా... నిజాయితీగా ఓటేయాలి. అప్పుడే ఐదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయని వారిని...చొక్కా పట్టుకుని అడిగేందుకు అవకాశం ఉంటుంది.

- పి.కమల్, ప్రైవేటు ఉద్యోగి

ప్రజలకు అందుబాటులో ఉండే నేతను ఎన్నుకోవాలి



ప్రభుత్వాలు ఎన్నెన్నో చెబుతుంటాయి. అవన్నీ అమలు చేయడం ఎవరికీ సాధ్యం కాదు. స్థానికంగా ఎమ్మెల్యేను మాత్రం అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలి. ఏ కష్టం వచ్చినా వెళితే స్పందించేవాడు అయి ఉండాలి. అటువంటి వ్యక్తిని ఎన్నుకుంటేనే ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రజలు ఆనందంగా జీవించేందుకు అనుగుణమైన ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేయాలి. ఇల్లు, చేసుకోవడానికి పని, ఉచిత విద్య, వైద్యం...ఈ నాలుగు ఉంటే చాలు. ప్రజలకు వీటి కంటే కావాల్సినవి ఇంకేమీ ఉండవు. పాలకులు వస్తున్నారు... పోతున్నారు కానీ...ఈ నాలుగింటినీ ఇచ్చే నాయకులు మాత్రం కనపడడం లేదు. ఇప్పటికీ లక్షల మంది సొంత ఇల్లు లేకుండానే జీవనం సాగిస్తున్నారు. ఇంకెప్పుడు ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయి.

- సుందరపు నీలకంఠస్వామి, వన్‌టౌన్ ఏరియా

ఉద్యోగాలు దొరకడం లేదు



గడిచిన ఐదేళ్లలో ప్రజల ఆదాయం పెరిగే మార్గాలను ప్రభుత్వం చూపించలేకపోయింది. అన్ని రకాల ధరలు పెరిగిపోయాయి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చాలామంది చదివిన చదువులకు అనుగుణమైన ఉద్యోగాలు దొరకడం లేదు. నాలాగే ఎంతోమంది కొరియర్ బాయ్‌లుగా, డెలివరీ బాయ్‌లుగా, బైక్ డ్రైవర్లుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు పాలనాపరంగా మంచి నిర్ణయాలు తీసుకుంటే...మాలాంటి సాధారణ ప్రజల జీవితాల్లో మార్పులు వస్తాయి. ప్రతి కుటుంబం నెలకు ఎంతో కొంత సంపాదించుకునే మార్గాలను ప్రభుత్వాలు చూపించాలి. అటువంటి ఆలోచన కలిగిన నేతను ఎన్నుకుంటాం. - ఎస్.సాయి, అల్లిపురం, కొరియర్ బాయ్

సంక్షేమంతో పాటు అభివృద్ధీ ఉండాలి



ఏ ప్రభుత్వమైనా పూర్తిగా సంక్షేమానికి కట్టుబడి ఉండడం వల్ల ప్రయోజనం ఉండదు. ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే...అభివృద్ధిని కూడా పరుగులు పెట్టించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధికి, ప్రజల జీవన విధానంలో మార్పులకు అవకాశం కలుగుతుంది. పది మందికి మేలు చేకూర్చే నిర్ణయాలను పాలకులు తీసుకోవాలి. ఆ దిశగా పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించాలి. సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది కొంత ఇబ్బందిని కలిగిస్తుంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతిని మెరుగుపరచేందుకు ప్రయత్నించాలి. అటువంటి నేతను ఎన్నుకోవాలి. - పి.ఉమామహేశ్వరరావు, వ్యాపారి, ఎన్ఏడీ

ఐదేళ్లుగా మధ్య తరగతికి ఇబ్బందులు



గడిచిన ఐదేళ్లలో మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలకు సంబంధించిన అనేక ఇబ్బందులు వచ్చాయి. ఉచిత పథకాలకు భారీగా ఖర్చు పెడుతున్నారు. మౌలిక వసతులు కల్పనపైనా, ఉద్యోగాలు కల్పించేందుకు ఉన్న మార్గాలపై ఈ ప్రభుత్వం దృష్టి సారించలేదు. కొన్ని మంచి నిర్ణయాలు తీసుకున్నా... ఓవరాల్‌గా చూసుకుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉంది. సాధారణ, మధ్య తరగతి ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వాలను ఎన్నుకోవాలి. అప్పుడే ఇబ్బందులు ఉండవు. వేతనాల కంటే ఖర్చులు పెరిగిపోయిన నేపథ్యంలో... బతకడం కష్టమవుతోంది.

- ఎస్.సత్యనారాయణ, ప్రైవేటు ఉద్యోగి, విశాలాక్షినగర్

మొదటి ముఖ్యమంత్రికి పట్టం కట్టిన జిల్లా

శృంగవరపుకోట నుంచి పోటీ చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు

- అప్పట్లో ఎస్.కోట విశాఖ జిల్లాలోనే...



ప్రకాశం పంతులు

మద్రాసు నుంచి విడిపోయి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు సమయంలో మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ఆనాటి ఉమ్మడి విశాఖ జిల్లాలోని శృంగవరపుకోట నియోజకవర్గం నుంచే పోటీచేసి విజయం సాధించారు. ఈ జిల్లాతో ఆయనకు ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ ఇక్కడి నుంచే పోటీకి మొగ్గుచూపారు. ఆనాడు శృంగవరపుకోట విశాఖ జిల్లాలోనే ఉండేది. 1979లో విజయనగరం జిల్లా ఏర్పడిన తరువాత ఆ జిల్లాలో విలీనమయింది. రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిని అందించింది విశాఖ జిల్లా అని తెలిస్తే చాలామంది ఆశ్చర్యపోతారు. ఆయన చేసింది కొద్ది కాలమే అయినప్పటికీ స్థానిక శాసనసభ్యుడిగా ఆయన చేసిన కృషి అజరామరమని చెబుతుంటారు.

మీకు తెలుసా!

ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన తర్వాత మద్రాసు నుంచి విడిపోయి కొత్తగా రాష్ట్రం ఏర్పాటయింది. ఈ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించడంతో పాటు ప్రజాసేవలో పేర్గాంచిన టంగుటూరి ప్రకాశం పంతులును ముఖ్యమంత్రిని చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. అప్పటికి ఆయన న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఏ చట్టసభల్లోనూ సభ్యుడు కాదు. అయినప్పటికీ అప్పటి ప్రధానమంత్రి టంగుటూరినే ముఖ్యమంత్రిగా ప్రకటించారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టి 1953 అక్టోబరు 1 నుంచి 15 నవంబరు 1954 వరకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. శాసనసభ్యుడు కాకుండా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వారెవరైనా ఆరు నెలల్లోగా సభకు ఎన్నిక కావాలి. టంగుటూరి సొంత జిల్లా ప్రకాశంలో పోటీ చేయాలని భావించినప్పటికీ, అప్పటికే అక్కడి నుంచి గెలుపొందిన సభ్యులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నించారు.

పదవిని వదులుకున్న సోమయాజులు

అప్పటికి శృంగవరపుకోట నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండేవారు. వారిలో రిజర్వుడు కాని ఎమ్మెల్యేగా ఎన్నికైన చాగంటి వెంకటసోమయాజులు టంగుటూరి కోసం తన పదవిని వదులుకునేందుకు సిద్ధపడ్డారు. టంగుటూరి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చి సోమయాజులును కలుసుకుని, ఆయన ఆమోదాన్ని తీసుకున్నారు. తన కోసం పదవికి రాజీనామా చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. దీంతో ఖాళీ అయిన శృంగవరపుకోట నుంచి టంగుటూరి ప్రకాశం పంతులు పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టంగుటూరి గెలుపునకు సోమయాజులు విశేష కృషి చేశారని చెబుతారు. అన్నీ తానే అయి జిల్లా నుంచి ముఖ్యమంత్రిని గెలిపించిన ఆదర్శ నేతగా ఆయన పేరు పొందారు.

ఎవరీ సోమయాజులు

శృంగవరపుకోట ప్రాంతానికి చెందిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన చాగంటి వెంకట సోమయాజులుకు ప్రజల్లో ఎంతో పలుకుబడి ఉండేది. సోషలిస్టు పార్టీలో కీలకంగా పనిచేసేవారు. మొదటిసారి 1952లో ఎన్నికలు జరిగిన సమయంలో అనేకమంది సోమయాజులును పోటీ చేయాలని కోరడంతో రాజకీయాల్లోకి వచ్చారు. నియోజకవర్గంలో శృంగవరపుకోట, లక్కవరపుకోట, కొత్తవలస, వేపాడ, జామి ప్రాంతాలు ఉండేవి. ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న సమయంలో ఆయన ప్రతినిధిగా ఇక్కడ సోమయాజులు వ్యవహరించేవారు. ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేవారు. ఆ అసెంబ్లీ కేవలం మూడు సంవత్సరాలు పనిచేసింది. 1955లో శ్రీకాళహస్తి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నీలం సంజీవరెడ్డి 1957 వరకు ముఖ్యమంత్రిగా చేశారు. 1957 నుంచి 1962 వరకు దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి. ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత మళ్లీ 11.2.1955న అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో సోమయాజులు శృంగవరపుకోట నుంచి పోటీచేసి 19,771 ఓట్లు తెచ్చుకున్నారు. రెండో రిజర్వుడు ఎమ్మెల్యేగా గుజ్జాల రామునాయుడు 18,887 ఓట్లతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక ఆ తర్వాత ఏ ఎన్నికల్లోనూ సోమయాజులు పోటీ చేయలేదు. ఆయన కుమారుడు చాగంటి వెంకట మోహన్ విశాఖపట్నంలో ఓ దినపత్రికలో ఉప సంపాదకుడిగా పనిచేస్తూ నగరంలోనే నివాసం ఉండేవారు. ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు కోసం తన ఎమ్మెల్యే పదవిని వదులుకున్న సోమయాజులు ఆదర్శనేతగా నిలిచారు. ● భీమునిపట్నం రూరల్

ఓటు వేయాలంటే 'గుర్తింపు' తప్పనిసరి



ఓటరు జాబితిలో ఉన్న ప్రతి ఓటరూ ఓటు వేసేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటోంది. బోగస్ బెడద లేకుండా అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పిస్తోంది. పోలింగ్ తేదీకి ముందే ఓటర్ల స్లిప్పులను ఇంటింటికీ పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఎన్నికల స్లిప్పుతో గుర్తింపు కార్డును పోలింగ్ కేంద్రంలో ఓటర్లు చూపాల్సి ఉంటుంది.

గుర్తింపునకు ప్రత్యామ్నాయాలు

ఎన్నికల స్లిప్పులతో పాటు ఓటరు గుర్తింపు కార్డు ఉంటే సరిపోతుంది. లేదంటే పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెట్ కంపెనీలు, ఆయా సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, బ్యాంకు లేదా పోస్టాఫీసు జారీ చేసిన పాస్‌బుక్‌లు, పాన్ కార్డు, కార్మిక శాఖ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా కార్డు, ఫొటోతో పాటు ఉండే పెన్షన్ డాక్యుమెంట్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అధికారికంగా జారీ చేసే గుర్తింపు కార్డు, ఆధార్ కార్డులతో ఏదో ఒకటి విధిగా పోలింగ్ సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది.

తెలుగులోనే ఓటరు స్లిప్పులు

బీఎల్‌వోలు పంపిణీ చేసే ఓటరు స్లిప్పులను స్పష్టంగా ఫొటో కనిపించేలా పెద్దవిగా ముద్రించాలని, వివరాలు తెలుగులోనే ఉండాలని నిర్దేశించారు. వీటిని సంబంధిత ఓటరుకే ఇవ్వాలని, ఓటరు స్లిప్పులు అందినట్టు సంతకాలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కాకుండా మిగిలిపోయిన ఓటరు స్లిప్పులను బీఎల్‌వోలందరూ సంబంధిత ఈఆర్‌వోకు అందజేయాలి. పంపిణీ కాని ఓటరు స్లిప్పుల వివరాలను అక్షర క్రమంలో జాబితాగా తయారు చేసి రిటర్నింగ్ అధికారులకు అందజేయాలి. అంతేకాకుండా పంపిణీ కాని ఓటరు స్లిప్పులను సీల్డ్ కవర్లో ఉంచి ఆఆర్‌ఓ కస్టడీలోనే ఉంచాలని, వారికి అందజేసిన తర్వాత ఓటరు స్లిప్పులను ఎవరికీ పంపిణీ చేయరాదని ఎన్నికల సంఘం నిర్దేశించింది. ● విశాఖపట్నం



అభివృద్ధి, ఉద్యోగాల సృష్టి అవసరం



రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యమిచ్చే పార్టీని ఎన్నికోవాలి. పారిశ్రామిక, వ్యవసాయక రంగాలు అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. విజన్ ఉన్న పార్టీ అధికారం చేపడితే పెట్టుబడులు వస్తాయి. యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు లభిస్తాయి. ఇలాంటి ఆలోచనలున్న పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేయాలి.

- ఆర్.మణికంఠకుమార్, ప్రభుత్వ ఉద్యోగి, గోపాలపట్నం

రాష్ట్రాన్ని నాశనం చేసే పార్టీలు వద్దు



హక్కులు కాపాడే ప్రభుత్వం ఏర్పాటు కావాలి. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసే ఆలోచనలున్న ప్రభుత్వాలను, నాయకులను ఎన్నుకుంటే మరిన్ని కష్టాలు తప్పవు. సహజవనరులు దోపిడీకి గురికాకుండా, ప్రకృతిని విధ్వంసం చేయకుండా, సంక్షేమ పాలన అందించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అలాంటి ప్రణాళికలున్న పార్టీని ఎన్నుకోవాలి. విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలి.

- ఎస్.ఆదిత్య, కాల్‌సెంటర్ ఉద్యోగి, సీతంపేట

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫొటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243


అక్కడ వరుసగా రెండోసారి గెలుపొందడం కష్టమే..

మూడు దశాబ్దాలుగా పాడేరులో కొనసాగుతున్న ఆనవాయితీ

- 1999కి ముందు తమర్భ చిట్టినాయుడు మూడుసార్లు కొట్టగుల్లి చిట్టినాయుడు రెండుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక
- వారిద్దరూ మినహా ఎవరికీ దక్కని చాన్స్

(పాడేరు-ఆంధ్రజ్యోతి)

పాడేరు ఎమ్మెల్యేగా ఎవరికైనా ఒక్కసారి మాత్రమే నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇస్తారనే నానుడి చాలా ఏళ్లుగా ప్రచారంలో ఉంది. నియోజకవర్గం ఏర్పడినప్పటికీ నుంచి నేటి వరకు తమర్భ చిట్టినాయుడు మూడుసార్లు, కొట్టగుల్లి చిట్టినాయుడు రెండుసార్లు గెలుపొం దారు. వారిద్దరూ మినహా మరెవరూ రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవు. 1999 నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుంది.




పాడేరు పట్టణం వ్యూ

పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం 1967లో ఏర్పడింది. తొలి ఎన్నికల్లో తమర్భ చిట్టినాయుడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అలాగే 1972లో జరిగిన ఎన్నికల్లోనూ ఆయనే విజయం సాధించారు. ఆ తర్వాత 1978లో జరిగిన ఎన్నికల్లో గిడ్డి అప్పలనాయుడు ఎమ్మెల్యే కాగా, 1983లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ తమర్భ చిట్టినాయుడు మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అలాగే 1985 ఎన్నికల్లో కొట్టగుల్లి చిట్టినాయుడు (తొలిసారి) గెలుపొందారు. 1989లో మత్స్యరాస బాలరాజు విజయం సాధించగా, 1994లో రెండోమారు కొట్టగుల్లి చిట్టినాయుడు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతే ఆ తర్వాత రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన దాఖాలాలు ఈ నియోజకవర్గంలో లేవు.

ఎమ్మెల్యేగా ఒక్కసారే అవకాశం

1999లో మత్స్యరాస మణికుమారి ఎమ్మెల్యేగా గెలుపొంది, గిరిజన, వికలాంగుల సంక్షేమ శాఖా మంత్రిగా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో స్థానం సంపాదించుకున్నారు. 2003లో మణికుమారి భర్త వెంకటరాజును నక్సల్స్ హతమార్చారు. ఆ తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో మణికుమారి పోటీ చేశారు. కానీ ఆ బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన లకే రాజారావు గెలుపొందారు. రెండోమారు ఎమ్మెల్యే అయ్యే అవకాశం మణికుమారికి దక్కలేదు. అలాగే 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పసుపులేటి బాలరాజు, టీడీపీ మిత్రపక్షంగా సీపీఐ అభ్యర్థి గొడ్డేటి దేముడు, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే లకేరాజారావు పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.బాలరాజు గెలుపొందగా, సిట్టింగ్ ఎమ్మెల్యే లకే రాజారావు ఓటమి పాలయ్యారు. దీంతో లకే రాజారావు సైతం రెండోమారు ఎమ్మెల్యే కాలేకపోయారు. అలాగే 2014లో జరిగిన ఎన్నికల్లో సిట్టింగ్ (కాంగ్రెస్) ఎమ్మెల్యే పసుపులేటి బాలరాజు, వైసీపీ అభ్యర్థిగా గిడ్డి ఈశ్వరి, సీపీఐ అభ్యర్థిగా గొడ్డేటి దేముడు పోటీపడ్డారు. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యేకాగా, పసుపులేటి బాలరాజు ఓడిపోయారు. దీంతో ఆయనకు సైతం రెండోమారు ఎమ్మెల్యే అయ్యే అవకాశం దక్కలేదు. అలాగే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థినిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, వైసీపీ అభ్యర్థినిగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జనసేన అభ్యర్థిగా పసుపులేటి బాలరాజు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గెలుపొందారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఓటమి పాలై రెండోమారు ఎమ్మెల్యే కాలేకపోయారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పోటీ చేసే అవకాశం రాలేదు. దీంతో రెండోమారు ఎమ్మెల్యే అయ్యే అవకాశాన్ని కోల్పోయారు.



తమర్భ చిట్టినాయుడు (ఫైల్)



కొట్టగుల్లి చిట్టినాయుడు (ఫైల్)